Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 29 పేజీలు 8 వెల : 5 మంగళవారం 15 జూలై 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్న విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....


మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.






# జల వివాదం..

## తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు

దిల్లీ: జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న దిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది.

మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. దిల్లీ వెళ్లనున్న ఏపీ సీఎం చంద్రబాబుఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు.

# జలవివాదంపై కేంద్రం చొరవ



**ఇరు రాష్ట్రాల సిఎంలతో 16న పాటిల్ భేటీ**

**చంద్రబాబు,రేవంత్ రెడ్డిలకు ఆహ్వానం**

**నేడు ఢిల్లీ వెళ్లనున్న ఎపి సిఎం చంద్రబాబు**

న్యూఢిల్లీ/అమరావతి: ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న దిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది. మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదనలతో గోదావరి జలాలపై రచ్చ సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ఈ భేటీ ఏర్పాటుచేయడం గమనార్హం. అయితే రేవంత్ ఢిల్లీ వెళతారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇకపోతే ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ- కానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు.

## పేర్ని నాని వ్యాఖ్యలు దుర్మార్గం

రాష్ట్రం కోసం కష్టపడుతున్న బాబును కించపరుస్తారా

రాష్ట్రాన్ని గంజాయినుంచి విముక్తం చేస్తున్నం

అరకు కాఫీకి అంతర్ఆజతీయ ఖ్యాతికి కృషి

మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత వెల్లడి

2లో..






2లో..

## కుట్రలు, కుతంత్రాలే వైకాపా ధ్యేయం

అభివృద్ధి, సంక్షేమం మా లక్ష్యం

మంత్రి గొట్టిపాటి రవి కుమార్

## కాలంకాదు..కాంగ్రెస్ కాటేస్తోంది

కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్రనిర్లక్ష్యం

రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం

ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాట విమర్శలు

కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్షయం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు.



2లో..

# అవకాశాల కోసం నేనెప్పుడూ పరుగెత్తలేదు



విజయనగరం: అవకాశాల కోసం తానెప్పుడూ పరుగెత్తలేదని తెదేపా సీనియర్ నేత, కేంద్రమాజీ మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. అవకాశాలు వచ్చిప్పుడు బాధ్యతగా స్వీకరించానని చెప్పారు. గవర్నర్‌గా తన పేరును సీఎం చంద్రబాబు సిఫార్సు చేయడం ఆనందంగా ఉందన్నారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిని నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయనగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతిరాజు**

"ఈ నియామకంతో తెలుగువారి గౌరవాన్ని మరింత పెంచే బాధ్యత నాపై ఉంది. ఓటమితో నిరుత్సాహ పడనక్కర్లేదు.. దాని నుంచి పాఠాలు నేర్చుకుని మరింత ఉన్నతంగా ముందుకు వెళ్లొచ్చు. గోవా అంటే ప్రియ మిత్రుడు మనోహర్ పారికర్ గుర్తొస్తారు. కోరుకొండ సైనిక్ స్కూల్‌లో అమ్మాయిలకూ చదివే అవకాశం కల్పించాలని ఆయన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు కోరాను. దేశానికి సేవ చేసే అవకాశం మరోసారి లభించడం ఆనందంగా ఉంది. అభినందనలు తెలుపుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని అశోక్ గజపతిరాజు అన్నారు.

# విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు



న్యూఢిల్లీ: విద్వేషపూరిత ప్రసంగాల కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చూడాలని కూడా స్పష్టం చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా.. విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరింది.వాక్ స్వాతంత్య్ర విలువను పౌరులు తెలుసుకోవాలని, ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠా పనోలీపై ఫిర్యాదు చేసిన వజహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

విద్వేష ప్రసంగాలు చేసే వారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావట్లేదని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని కట్టడి చర్యలు చేపట్టాల్సిన అసవరం ఉందని తెలిపింది.. ప్రజలు కూడా ఇలాంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలని తెలిపింది. మేం ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడట్లేదు. కానీ, ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. సామాజిక మాధ్యమాల్లో ఈ విభజన ధోరణిని అడ్డుకోవాల్సిందేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసుల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. కానీ, భావ ప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుత ఆంక్షలు సరైనవే. వాక్ స్వాతంత్య్రం, భావ వ్యక్తీకరణ విలువలను ప్రజలు అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

# గోవా గవర్నర్‌గా అశోకగజపతి



న్యూఢిల్లీ:రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితులయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్ నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోక్‌గజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజాగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంబోధిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరఫున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరఫున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ- చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరఫున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. ఆయన తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ఇకపోతే ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అశోక్‌గజపతికి గవర్నర్ పదవి దక్కింది. చంద్రబాబు కీలకంగా వ్యవహరించి తన నమ్మిన బంటుకు గవర్నర్ పదవి ఇప్పించుకున్నారు.

## కుట్రలు, కుతంత్రాలే వైకాపా ధ్యేయం



ఒంగోలు: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో మంత్రి డీబీవీ స్వామితో కలిసి పర్యటించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. 33/1 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. కుట్రలు, కుతంత్రాలే ధ్యేయంగా వైకాపా వ్యవహరిస్తోందని విమర్శించారు. పల్నాడు, బంగారుపాళ్యం, గుడివాడ వంటి ఘటనలు జగన్ కుతంత్రాల్లో భాగమే అన్నారు. ఇకపోతే పేర్ని వ్యాఖ్యలు దుర్మార్గమని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదని,ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. జగన్ పాలనలో విద్యుత్ వ్యవస్థను
నిర్వీర్యం చేశారని, తమ ప్రభుత్వం వచ్చాక విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టి ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా విద్యుత్ కొరతను అధిగమించేలా చర్యలు చేపడతామని చెప్పారు. మంత్రి డీబీవీ స్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగితేనే జగన్ కుట్రలను ఛేదించగలమని చెప్పారు. అరాచకం-విధ్వంసంతో జగన్ చేసే కుట్రలను అభివృద్ధి-సంక్షేమంతో తిప్పికొడతామన్నారు.

# పేర్ని నాని వ్యాఖ్యలు దుర్మార్గం




అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై హోంమంత్రి అనిత ఘాటుగా స్పందించారు. రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకురావడానికి రోజూ 18 గంటలు కష్టపడుతున్న వ్యక్తిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారంటూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరికి ఆదర్శంగా ఉండాలి కానీ.. ఇలాంటి పదాలు మాట్లాడకూడదని హితవుపలికారు. ఇకపోతే గతంలో ఏపీ ఓ గంజాయి హబ్‌గా ఉండేదని హోంమంత్రి వంగలపూడి అని అన్నారు. సోమవారం నాడు హోంమంత్రి అనిత సచివలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పేవారని.. అయితే గత ఏడాది కాలంగా తాము చేసిన కృషి కారణంగా రాష్ట్రంలో గంజాయిని నియంత్రించగలిగామన్నారు. గతంలో అరకు, పాడేరు ప్రాంతాలు గంజాయి హబ్‌గా ఉండేవని.. ప్రస్తుతం అరకు అంటే కాఫీ గుర్తొచ్చేవిధంగా మార్చివేసినట్లు హోంమంత్రి అనిత తెలిపారు. అరకును కాఫీ బ్రాండ్‌గా తీర్చిదిద్దినట్లు- చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, ఈగల్ టీమ్ కలిసి పనిచేసి మార్పును తీసుకొచ్చాయని వివరించారు. పార్లమెంట్ వంటి ఉన్నత స్థానాల్లోనూ అరకు కాఫీని ప్రమోట్ చేయగలిగినట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఈగల్ పేరును సూచించారు. ఈగల్ టీ-మ్ సభ్యులు సమర్థంగా పనిచేస్తున్నారు. ప్రత్యేకంగా టీ-మ్‌లు ఏర్పాటు- చేసుకొని గంజాయిపై ఉక్కుపాదం మోపాం అని హోంమంత్రి అనిత వివరించారు. ఈగల్ స్థాపించినప్పటి నుంచి రవికృష్ణను డైరెక్టర్‌గా చేసి వర్క్‌ను ప్రారంభించామన్నారు. వైజాగ్ , విజయవాడ, రాజమండ్రిలో మూడు ఈగల్ టీంలు పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. ఏజెన్సీ నుంచి వచ్చే రూట్లలో సీసీ కెమెరాలు, చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈరోజుకు 831 గంజాయి కేసులు నమోదు చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో స్కూలు బ్యాగుల్లోకి గంజా ప్యాకెట్‌లు వెళ్లిపోయాయని హోంమంత్రి విమర్శించారు. నాటి నుంచి నేటి వరకు కూడా ఒక యజ్ఞం తరహాలో గంజాయి నిర్మూలనకు పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈగల్ టీంలు రోజుకు ఒక్కచోట అయినా క్లాస్‌లు ఏర్పాటు చేశారన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని ఈగల్ టీం ప్రారంభించిందని చెప్పారు
. క్యాట్పా యాక్టు ప్రకారం విద్యాసంస్థలకు సమీపంలో 100 మీటర్ల వరకు పొగాకు సంబంధిత వస్తువులు అమ్మకూడదని చెపుతున్నారన్నారు. మెడిసిన్‌లు, వైట్‌నర్, ఇంజక్షన్‌లు వాడుతున్నారని ఆపరేషన్ గరుడలో భాగంగామెడికల్ షాపులపై దాడులు చేశామన్నారు. ప్రిస్కిప్షన్‌లు లేకుండా అమ్మకుండా చూడాలని మెడికల్ షాపు యజమానులకు చెప్పామని తెలిపారు. గంజాకంటే వేరే పంటలు పండిస్తే అంతకు మించి డబ్బులొస్తాయని చెప్పి 40 లక్షల ప్రత్యామ్నాయ మొక్కలను పంపిణీ చేశామని వెల్లడించారు. 20 వేల ఎకరాల్లో ఉండే గంజాయిని ఇప్పుడు 90 ఎకరాల్లో కూడా లేకుండా చేశామని... జీరో కల్టివేషన్‌కు తీసుకువచ్చామని చెప్పారు. సిల్వర్ ఓక్‌కు మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. వాటి మధ్య ఇంటర్ క్రాప్‌లను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. 2024 నాటికి 68,620 కిలోలు గంజాయిని నాశనం చేశామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు



ఖమ్మం: కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ-ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు-బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు- ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు-, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు-కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు-కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్దాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ
లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరువిడుదల చేస్తామని తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నామని, రైతుభరోసా రైతులకు ఎకరాలకు రూ.12 వేలు అందించామని, రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- జమ చేశామని చెప్పారు. సన్న ధాన్యానికి క్వింటాళ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా బోనస్ ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## అప్పులు చేసిన వారికి శిక్షలు లేవా ?

గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే.
రెండు కుటుంబాలు బాగు పడ్డాయి. రాష్ట్రాలు మాత్రం నీరసించాయి. ఈ అప్పులకు వడ్డీలు కట్టలేక మళ్లీ మళ్లీ అప్పులు చేస్తున్నారు. అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన కెసిఆర్,జగన్ ఇద్దరూ రాష్ట్రాల ను దివాళా తీయించారు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన అప్పులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇకపోతే వీరు చేసిన అప్పులకు తోడు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు పద్దతి మార్చుకోవడం లేదు. వడ్డీలు కట్టలేక పోతున్నామని ఇద్దరు సిఎంలు అంటున్నారే తప్ప ఖర్చులు తగ్గించుకోవడం లేదు. ఏ రకంగా ఆదాయం పెంచుదామా, ఎలా ప్రజల నడ్డి విరుద్దామా అన్న ఆలోచనలే తప్ప..దుబారా పథకాలకు కళ్లెం వేయడం లేదు. సన్నబియ్యం అంటే కిలో రూపాయి బియ్యం, పెన్షన్లలో బోగస్ లబ్దిదారులను ఏరివేసే కార్యక్రమం చేయడం లేదు. ఇకపోతే విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ధి పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఇప్పుడేమో వాటిని మరచిపోయేలా ప్రజల్లో మళ్లీ సానుభూతి పొందేలా ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. సిగ్గూ ఎగ్గూ లేకుండా చేస్తున్న విమర్శలు చూస్తే మతిపోతుంది. ఇటు కెటిఆర్, హరీష్ రావు, కవితలు, అటు జగన్ ఆయన పరివారం అబద్దాల మూటలతో ప్రజలను వంచించే పనిలో పడ్డారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పుపెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడులక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు.

## రేషన్ కార్డు.. పేదవాడి ఆత్మగౌరవం



నల్గొండ:బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ
సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగు తున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళ్లు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు.

## కాలంకాదు..కాంగ్రెస్ కాటేస్తోంది



హైదరాబాద్:కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్ష్యం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు. దశాబ్దాల పాలనలో దండగ చేసిన వ్యవసాయాన్ని దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో పండగ చేస్తే .. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ చేశారు. కానీ పండగల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఊరేగుతున్నది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టు-కు చేరాయి. కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను ఛేధిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

## సంపాదకీయం

# అప్పులు చేసిన వారికి శిక్షలు లేవా ?

గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే. రెండు కుటుంబాలు బాగు పడ్డాయి. రాష్ట్రాలు మాత్రం నీరసించాయి. ఈ అప్పులకు వడ్డీలు కట్టలేక మళ్లీ మళ్లీ అప్పులు చేస్తున్నారు. అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన కెసిఆర్,జగన్ ఇద్దరూ రాష్ట్రాల ను దివాళా తీయించారు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన అప్పులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇకపోతే వీరు చేసిన అప్పులకు తోడు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు పద్దతి మార్చుకోవడం లేదు. వడ్డీలు కట్టలేక పోతున్నామని ఇద్దరు సిఎంలు అంటున్నారే తప్ప ఖర్చులు తగ్గించుకోవడం లేదు. ఏ రకంగా ఆదాయం పెంచుదామా, ఎలా ప్రజల నడ్డి విరుద్దామా అన్న ఆలోచనలే తప్ప..దుబారా పథకాలకు కళ్లెం వేయడం లేదు. సన్నబియ్యం అంటే కిలో రూపాయి బియ్యం, పెన్షన్లలో బోగస్ లబ్దిదారులను ఏరివేసే కార్యక్రమం చేయడం లేదు. ఇకపోతే విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ధి పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఇప్పుడేమో వాటిని మరచిపోయేలా ప్రజల్లో మళ్లీ సానుభూతి పొందేలా ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. సిగ్గూ ఎగ్గూ లేకుండా చేస్తున్న విమర్శలు చూస్తే మతిపోతుంది. ఇటు కెటిఆర్, హరీష్ రావు, కవితలు, అటు జగన్ ఆయన పరివారం అబద్దాల మూటలతో ప్రజలను వంచించే పనిలో పడ్డారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పుపెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడులక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు. అప్పులనుచి ఇప్పటి కిప్పుడు బయటపడడం సాధ్యం కాదు. రైతుభరోసా విషయంలో ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం సరైన అడుగులు వేస్తోంది. అర్హులకే ఇవ్వడంతో పాటు, గతంలో అప్పనంగా రైతుబంధు సాయం పొందిన వారి జాబితాను సిద్ధం చేస్తోంది. దాదాపు 25వేల కోట్లు వృధా అయినట్లు చెబుతున్నారు. ఇలాంటి దుబారాకు సంబంధించి నిక్కచ్చిగా వ్యవహరిం చాల్సిందే. ఎందుకంటే ఆస్తుల మాట ఎలా ఉన్నా ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. కొత్త కొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు
చేసామని తెలుగు వల్లభులు కెసిఆర్, జగన్‌లు చాటుకున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేసారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెట్టారు. కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నా.. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబులకు పట్టడం లేదు. ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి..ఎంతమంది పేదలు ఉన్నారు..ఎంతమంది కిలో బియ్యం వాడుతు న్నారన్నది గమనించడం లేదు. బియ్యం పక్కదారి పట్టి అమ్ముకుంటున్నా పట్టించుకోవడం లేదు. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఉచిత విద్యుత్ కూడా ఇప్పుడు ఆందోళనలకు కారణం అవుతోంది. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్న ప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం వేరన్న పద్ధతిలో పాలన సాగాలి. రైతుభరోసా కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి.

దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రం.. ప్రజలే అని గుర్తించాలి. ముఖ్యంగా ఉభయ
తెలుగు రాష్ట్ర సిఎంలు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగించిన ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు, ఉచిత గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల ద్వారా లక్షల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. విపక్షాలు కూడా విమర్శలు మాని ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టడానికి సహకరించాలి. మంచి సూచనలు ఇవ్వాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యులు కాగలరు. ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్కగట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగు పడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరిపాలన అందించిన వారం అవుతాం.ప్రజలకునేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించక పోవడం సరికాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 301 అర్జీలు



తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 14



**పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఆర్జీలు పునరావృతం కాకుండా పరిష్కారం చూపాలి**

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి :**

**జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, వైద్య ఆరోగ్య శాఖ వారిచే వైద్య శిబిరం, త్రాగునీటి సౌకర్యం, సూదురా ప్రాంతాల నుండి వచ్చు వారికి టి, కాఫీ ఏర్పాటు చేసి వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అధికారులను ఆదేశించారు.

జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్,సుధా రాణి, రోజ్ మా%శీ%డ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదు చేసి అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు :**

రెవెన్యూ -136, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్- 10, స్కూల్ ఎడ్యుకేషన్- 12, పంచాయతీ రాజ్- 21, సివిల్ సప్లైస్- 19, జాతీయ రహదారులు- 8, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ -2, రూరల్ డెవలప్మెంట్ -3, %ఖుజూంఝతీఱవం% -28, విద్యుత్ శాఖ -6, స్కిల్ డెవలప్మెంట్ -1, రుయా- 1, అటవీ శాఖ- 3, హౌసింగ్- 2, మెడికల్ -4, రూరల్ పావర్టీ- 4, ఆర్టీసీ- 1, ఏపీ.ఐసీసీ- 1, ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ -1, ఇరిగేషన్ -5, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్- 6, సమగ్ర శిక్ష -1, ఐసిడిఎస్ -1, పోలీస్- 13, సర్వే శాఖ- 7, జి ఎస్ డబ్ల్యు ఎస్ -2, టిటిడి- 1, ఆర్ డబ్ల్యు ఎస్- 1, జల వనరుల శాఖ -1, మొత్తం 301 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజల్లో ఆదరణ కోల్పోయిన పార్టీలు





హైదరాబాద్: ప్రజల్లో ఆదరణ కోల్పోతున్నా..ఎదురుదాడి విమర్శలతో పాతకాపులు మళ్లీ బయలుదేరారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా మార్చి, కుటుంబ సక్షేమమే ప్రజల సంక్షేమంగా మార్చిన నేతలు మళ్లీ ప్రజల్లో ఆదరణ కోసం నానా తంటాలు పడుతున్నారు. తెలుగు రాష్ట్రాలను
ఒకప్పుడు నిరంకుశంగా ఏలిన జగన్, కెటిఆర్‌లు సుద్దులు చెబుతున్నారు. అటు అధికారం లేక, ఇటు విపక్షంగా రాణించలేక, మిగతా విపక్షాలతో కలవలేక విసిరివేయబడ్డ వీరు ఉనికి కోసం నానా తంటాలు పడక తప్పడం లేదు. వీరి చరిత్ర చూస్తే మరోమారు వీరికి ప్రజలు అధికారం కట్టబెడతారన్న నమ్మకం మాత్రం లేదు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకుని నానా హడావిడి చేసిన కెసిఆర్ ఇప్పుడు ఒంటరి అయ్యాడనే చెప్పాలి. విపక్ష పార్టీలు కూడా కెసిఆర్‌తో కలవాలని కానీ లేదా కలుపుకోవాలని కూడా కోరుకోవడం లేదు. ఈ కోవలోజగన్ కూడా ఉన్నారు. బిఆర్ఎస్ ఏర్పాటు తరవాత అడపాదడపా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం కెసిఆర్ కొంత హడావిడి చేశారు. కెసిఆర్ గతంలో కలసి చర్చించిన విపక్ష నేతలంతా ఇప్పుడు కెసిఆర్ వైపు చూడడం లేదు. వారంతా కాంగ్రెస్‌కు దగ్గరగా కూటమిలో ఉన్నారు. అలా కొందరు అధికార బిజెపికి దగ్గరగా కూడా వున్నారు. మొత్తానికి ప్రజలతో పాటు, ఇతర పార్టీలు కూడా కెసిఆ÷-ను, జగన్‌లను దూరం పెట్టారు. నితీశ్ కుమార్ వ్యూహాత్మకంగా బిజెపికి దగ్గరయి ఎన్‌డిఎలో భాగస్వామి అయ్యారు. జగన్, కెసిఆర్‌లను బిజెపి కోవర్టులుగా మిగతా పార్టీల నేతలు భావిస్తున్నారు. అందుకే బిజెపికి వ్యతిరేక కూటమిలో వీరికి స్థానం దక్కడంలేదు. ఈ క్రమంలో జాతీయ పార్టీని ఏర్పాటు చేసి జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలనుకున్న కేసీఆర్ అధికారం పోవడంతో పాటు, ఉన్న నేతలంతా జారుకోవడంతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఏకాకి అయ్యారు. కేవలం ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు. ప్రజల్లోకి వచ్చి పోరాటాలు చేసే ప్రయత్నాలు కూడా చేయడం లేదు. ఆయన బాధ్యతలను ఇప్పుడు కొడుకు కెటిఆర్, అల్లుడు హరీష్, కూతురు కవితలు మోస్తున్నారు. తన నాయకత్వం కోసం దేశమంతా ఎదురుచూస్తోందని తెలంగాణ ప్రజలను నమ్మించే ప్రయత్నాలను గతంలో ముమ్మరం చేసినప్పుడు కూడా కెసిఆర్‌ను ప్రజలు నమ్మలేదు, రైతులు, రైతు నాయకుల పేరిట ఆ మధ్య ఉత్తరాదికి చెందిన కొంతమందిని సొంత ఖర్చులతో రప్పించుకొని అతిథి మర్యాదలు చేసి వారంతా తన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ప్రకటించారు. కాలం చెల్లిన కొందరు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఇప్పుడిదంతా చూస్తుంటే కెసిఆర్ భావి ప్రధాని కాబోతున్నారన్న హడావిడి చేశారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కర్ణాటకలో కుమారస్వామికి బలం లేదని మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తేల్చేశారు. దీంతో ఆయన ఉనికి కోసం బిజెపి పంచన చేరి కేంద్రమంత్రి అయ్యారు. కేసీఆర్ నాయక త్వాన్ని అంగీకరించి ,ఆయన నాయకత్వంలో ప్రతిపక్షాలను ఏకం చేయడానికి జరిగిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. కెసిఆర్ దేశానికి ప్రధానమంత్రి ఎందుకు కాకూడదని బిఆర్ఎస్ నేతలు ఊరూరా ప్రచారం చేసి బొకకబోర్లా పడ్డారు. కెసిఆర్ రంగు తెలియడంతో ఎన్నికలకు ముందే కమ్యూనిస్టులు కూడా జారుకున్నారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడ్డారు. బెంగాల్లో కూడా ఎక్కడా పెద్దగా ప్రభావం లేదు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు పెట్టని కోటగా ఉన్న పశ్చిమబెంగాల్లో ఇప్పుడు ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్‌కు ఎంతో మంది ఆప్తులను, ఉద్యమనేతలను దూరం పెట్టారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీతో పోల్చితే ప్రతిపక్షాలన్నీ ఆర్థికంగా బలహీనంగా ఉన్నాయి.ఉచిత విద్యుత్, ఉచిత మంచినీరు వంటి నినాదాలతో దేశ ప్రజలు అందరినీ తన వైపు తిప్పుకో గలనని కేసీఆర్ నమ్మారు. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్న నినాదం లేవనెత్తారు. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని తాను చేసిన ప్రకటనకు విశేష స్పందన వచ్చిందని ప్రచారం చేయించుకున్నారు. మొత్తంగా మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో జీరోతో డరౌట్ అయ్యారు. ఇప్పుడు మరోమారు తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను నమ్మించ వచ్చని అనుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సెంటిమెంట్ ఇక ఏ మాత్రం పనికిరాదని కెసిఆర్ గ్రహించలేక పోయారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు పెద్దగా నేరవేర లేదనే అభిప్రాయం చాలా మందిలో బలపడింది. అందుకే కెసిఆర్‌ను ఓడించారు. ఎపిలోనూ జగన్ స్వయంకృతంతో దెబ్బతిన్నారు. వైకాపా అధినేత, ఎపి మాజీ సిఎం మారోమారు ప్రజలతో మమేకం కావాలని చూస్తున్నారు. రైతులకు పరామర్శల పేరుతో అలజడి సృష్టిస్తున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదు. రాజకీయం చేయడం ద్వారా పబ్బం గడుపుకుని , మళ్లీ ప్రజల్లో సానుభూతి కోసం యత్నిస్తున్నారు. ఈ క్రమంలో తనతో పాటు, పార్టీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తూ దుమ్మెత్తి పోయడం అలవాటుగా చేసుకున్నారు. గతంలో పాదయాత్రతో నేనున్నాను...నేను విన్నాను అని నమ్మబలికి నట్టేట ముంచినందుకు ..ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. మీారు వినలేదని గుర్తించామని ప్రజలు చెప్పారు. పక్కనే ఉన్న అమరావతి రైతులు ఐదేళ్లుగా ఆందోళనలు చేసినా ఏ ఒక్కనాడూ పలకిరించిన పాపాన పోలేదు. రాష్ట్రంలో రాక్షస రాజ్యం నడిపిస్తూ దోపిడీలు చేస్తున్నా మిన్నాకున్నారు. ఈ క్రమంలో అధికారం పోవడంతో జ్ఞానోదయం అయిన జగన్ ఇప్పుడు మళ్లీ ప్రజలకు చేరువ కావాలని చూస్తున్నారు. ప్రజలతో మమేకం అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశమైన
ఆయన పార్టీ ఓటమి సంబంధించి నేతలకు భరోసాను కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు మంచి చేశామని, కానీ ఎందుకో ఓడిపోయామంటూ వెల్లడించారు.

ప్రజల్లో ఉంటూ
ప్రజలకు మంచి చేసే ప్రయత్నం చేయడం ద్వారా మళ్ళీ అధికారాన్ని దక్కించుకుంటామన్న భరోసాను కల్పించారు.

ఆ ప్రకాశం,
పల్నాడు, చిత్తేరు. పులివెందులలోనూ జగన్ పర్యటించారు. మొన్నటి వరకు తాడేపల్లి చుట్టూ ముళ్ల కంచెలను నిర్మించారు. ఎవరు కూడా చూడడానికి కూడా రాకుండా చేసుకున్నారు. అధికారం పోవడంతో ఇక ప్రజల అవసరం తెలిసి వచ్చినట్లు ఉంది. ప్రతిరోజు ప్రజలను కలిసేందుకు జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకమైన ఏర్పాట్లను చేయించారు. అదికారంలో ఉండగా వివిధ కేసుల్లో ఇరుక్కున్న వారిని న్యాయపరమైన, ఆర్థిక పరమైన సహకారాన్ని అందించేందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేలా హామీ ఇస్తున్నారు. ఈ ఇద్దరూ రాజకీయంగా కోలుకోవడం ఇప్పుడు కష్టమనే చెప్పాలి.

# రైతు గ్రూపులకు డ్రోన్ ల పంపిణీ.

**ఉత్తేజిత. ప్రతినిధి.నందికొట్కూరు జూలై 14 :**








టెక్నాలజీ అంటే గుర్తుకు వచ్చేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే గుర్తుకు వస్తారని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నందికొట్కూరు డివిజన్ స్థాయిలో సబ్సిడీ సై డ్రోన్ పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి , నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పరికరాలు అందించమన్నారు. ఖరీఫ్ లో రైతులు అధికంగా ఉల్లి సాగు చేస్తారన్నారు. ఉల్లిలో పురుగుల మందు పిచికారీ చేయడానికి రైతులు ఇబ్బందులు పడేవారు. కానీ డ్రోన్ లు వచ్చిన తర్వాత అలాంటి సమస్యే లేదన్నారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్ లో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. నిరుద్యోగులకు సహకార పరపతి సంఘాల ద్వారా శిక్షణ ఇప్పించి ఉపాధి అవకాశం కల్పిస్తే రైతులకు ఉపయోగం ఉంటుందని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతులకు వ్యవసాయంలో సహాయపడటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్రోన్లను సబ్సిడీపై అందిస్తోంది. 80 శాతం సబ్సిడీతో రైతు గ్రూపులకు కూటమి ప్రభుత్వం డ్రోన్లు పంపిణీ చేస్తుందన్నారు.. దీని ద్వారా పురుగు మందులు పిచికారీ చేయడం సులభమవుతుందన్నారు. కూలీల కొరతను అధిగమించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పని చేయొచ్చు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఒక్కో డ్రోన్ ధర రూ.9.80 లక్షలుకాగా రైతులు రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. ఆ తర్వాత ప్రభుత్వం సబ్సిడీగా రూ.7.84 లక్షలు ఉంటుందన్నారు. ఇస్తుంది. ఈ డ్రోన్ కోసం రైతులు కనీసం ఐదుగురు కలిసి ఒక గ్రూపు ఏర్పాటు చేసుకోవాన్నారు. ఈ ఐదుగురిలో ఒక వ్యక్తి కనీసం 10వ తరగతి వరకు చదివి ఉండాలన్నారు. అనంతరం మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ మిడుతూరు, కొత్తపల్లి ఎత్తిపోతల పథకం కొరకు రాష్ట్ర ప్రభుత్వం నివేదికలు అందజేశామన్నారు. వాటి ద్వారా రైతులకు సాగునీరు అందించడమే తమ లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు దూర దృష్టి ఆలోచననే గోదావరి నీటిని బనకచర్లకు తరలింపు అన్నారు.గోదావరి నీళ్లు 3వేల టియంసిలు వృధా గా సముద్రంలో కలుస్తున్నాయన్నారు. బనకచర్ల తో రాయలసీమ సస్యశ్యామలం అవుతుందన్నారు. పట్టిసీమ ద్వారా రైతుల సాగునీరు అందించిన ఘనత చంద్రబాబుదే అన్నారు.అనంతరం నందికొట్కూరు మండలం బిజినవేముల,

మల్యాల రైతు గ్రూపులకు డ్రోన్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాండ్ర సురేంద్ర రెడ్డి , రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, డీసి చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి,టీడీపీ నాయకులు గిరీశ్వర్ రెడ్డి, పరిశీలకులు దేవర్ల మురళి, కాతా రమేష్ రెడ్డి, మోహన్ రెడ్డి, పరిశీలకుడు. నాగ ముని. సర్పంచ్ రవి యాదవ్, నందికొట్కూరు ఏడీఏ గిరీష్, వ్యవసాయ శాఖ అధికారులు షేక్షావలి, కృష్ణా రెడ్డి, మురళీధర్, ఫీర్ నాయక్, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ సింగిల్ విండో చైర్మన్ గా ఉన్నాం చంద్రశేఖర్

**బేతంచర్ల :ఉత్తేజిత ప్రతినిధి :**



బేతంచర్ల మండల పరిధిలోని కొలుములపల్లె గ్రామానికి చెందిన ఉన్నం చంద్రశేఖర్ ను సొసైటీ సింగిల్ విండో చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి ఈ సందర్భంగా ఉన్నం చంద్రశేఖర్ మాట్లాడుతూ నన్ను ప్రభుత్వం గుర్తించి పదవి ఇచ్చినందుకు సంతోషంగా ఉందని పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన ప్రతిఫలం దక్కుతుందని అన్నారు. పదవి ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు,కి ఎమ్మెల్యే కోట్ల జయసుర ప్రకాష్ రెడ్డి,కి మాజీ ఎమ్మెల్యే సుజాతమ్మ,కు తెదేపా నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## జూలై 15న శ్రీ సిద్ధేశ్వర స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాల్లో పుష్పయాగం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 14,**





తాళ్ళపాక శ్రీ సిద్ధేశ్వర స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామివారి ఆలయాల్లో జూలై 15న పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరుగనుంది. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 9 గంటలకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పలురకాల పండ్ల రసాలతో అభిషేకం చేస్తారు. శ్రీ సిద్ధేశ్వర స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాలలో సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పలురకాల పుష్పాలతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేస్తారు. అనంతరం స్వామి వారు, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. శ్రీ సిద్ధేశ్వర స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామివారి ఆలయాల్లో జూలై 6 నుండి 14వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించిన విషయం విదితమే. ఈ బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు.

## సుపరిపాలన తొలి అడుగుతో జనంలోకి ఎమ్మెల్యే కోట్ల

**ఎమ్మెల్యే కోట్లకి పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు**

**కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ఇంటింటికి కరపత్రాల పంపిణీ**

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన విజయాలు,టిడిపి పార్టీ చేపడు తున్న సుపరిపాలన తొలి అడుగు కార్య క్రమంలో భాగంగా మండలంలోని గోరుమానుకొండ, గోరుమాన్ కొండ తండా,గ్రామంలో అలాగే పట్టణంలోని 5 వార్డు 6 వార్డులో సోమవారం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,ఇంటింటికి వెళ్లి అందరిని ఆప్యాయంగా పలకరింస్తూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వారికి వివరిస్తూ వారు చెప్పే సమస్యలు వింటూ వారి సమస్యల పరిష్కారానికి సంబందించి అధికారులకు ఆదేశాలను జారీ చేశారు.

జంగయ్య,అంజి,రవీంద్ర నాయక్,జాక్రిల బేగ్,పోలూరు రాఘవ రెడ్డి,ల ఆధ్వర్యంలోగ్రామ ప్రజలు వార్డ్ ప్రజలు ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నంగా ఉన్నదాన్ని గాడిలో పెట్టడం జరిగిందన్నారు.ఎన్నికల ముందు ఏమైతే హామీలు ఇచ్చామో వాటిని అమలు చేస్తున్నామని అన్నారు.ఇప్పటికే అన్న క్యాంటీన్లు,దీపం పథకం,ఎన్టీఆర్ భరోసా పెన్షన్, తల్లికి వందనం,ఇస్తున్నామని దాంతోపాటు గ్రామాలు అభివృద్ధి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మెప్మా డ్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్స్ కు టాబ్స్ ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో

కమిషనర్ హరిప్రసాద్,మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య,పాల శేఖర్,పోలూరు శ్రీనివాస్ రెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,నాగ మోహన్,కౌశిక్, లక్ష్మీనారాయణ, దస్తగిరి,శ్రీనివాసులు యాదవ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే దస్తగిరి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**



ప్రజా సంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి అన్నారు. సోమవారం సి.బెళగల్ మండలం చింతమానుపల్లె, తిమ్మందొడ్డి గ్రామాలలో మండల కన్వీనర్ బోయ మండగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం సంవత్సరకాలంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజు నుండి దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా 64 లక్షల మందికి వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లను ఇస్తున్నామని తెలిపారు. అలాగే అర్హులైన వారందరికీ దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువతకు మెగాడీఎస్సీ ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. అనంతరం గ్రామస్తులు సి.బెళగల్ గ్రామం నుండి చింతమానుపల్లె మీదుగా తిమ్మందొడ్డి వరకు బీటీ రోడ్డు నిర్మాణాలని చేపట్టాలని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. అలాగే చింతమాను పల్లె, తిమ్మం దొడ్డి గ్రామలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు తెలిపారు. గ్రామాలలో డ్రైనేజీలకు శాశ్వత పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, తెలుగు యువత అధ్యక్షుడు హరికృష్ణ, తెలుగుదేశం నాయకులు అమర్నాథ్, సూర్యచంద్ర, ప్రతాపరెడ్డి, పద్మనాభరావు, వేణుగోపాలరావు, లక్ష్మన్న, కర్రెతాత, తిమ్మయ్య, కొండన్న, గోవిందు, వెంకటేష్, భీమన్న, ప్రేమర నాగరాజు, చిన్న ఎల్లప్ప, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# హోట్టహాసంగా సొసైటి చైర్మన్‌ల ప్రమాణ స్వీకారం.

**హాజరైన ఎమ్మెల్యే జయసూర్య, టీడీపీ నాయకులు మాండ్ర శివానంద రెడ్డి.**

**ఉత్తేజిత ప్రతినిధి. నందికొట్కూరు :**



టీడీపీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. సోమవారంపగిడ్యాల వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా బొగ్గుల దామోదర్ రెడ్డి, సభ్యులుగా ప్రాతకోట శంకర్, నెహ్రునగర్ గంగన్న లు,

పాములపాడు మండలం ది మద్దూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము చైర్మన్ గా కామిరెడ్డి జనార్ధన్ రెడ్డి, సభ్యులు వీర కృష్ణుడు ,బసిరెడ్డి అరుణమ్మ లు ప్రమాణా స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వపాలనలో వ్యవసాయ పరపతి సంఘాలను నిర్వీర్యం చేసిందన్నారు. రైతులకు సకాలంలో ఎరువులను అందించకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టిందన్నారు. సకాలంలో సాగునీరు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రైతుల సంక్షేమమేధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముందు చూపుతో కేసి కాలువకు సాగునీరు విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులు ఆందోళన చెందవద్దన్నారు.వైసీపీ పాలనలో తెలుగుదేశం కార్యకర్తలను నాయకులను భయభ్రాంతులకు గురిచేశారు. ఎన్నో కేసులు పెట్టారు. ఎన్నో ఇబ్బందులు సృష్టించారు. 2024 వైసీపీ కంచుకోటను బద్దలుకొట్టి టీడీపీ విజయకేతనం వేగరవేసి 20ఏళ్ళ చరిత్రను తిరగ రాశామని అన్నారు.పగిడ్యాల మండలంలో టీడీపీ కి అత్యధిక మెజార్టీ రావడానికి కార్యకర్తల కృషి, పట్టుదలే కారణమన్నారు.టీడీపీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామన్నారు. పల్లె పండుగ సందర్భంగా పగిడ్యాల మండలంలో రూ. 2.70కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.రైతుల సహకారంతో నూతనంగా ఎన్నికైన చైర్మన్ లు సొసైటిలను అభివృద్ధి పథంలో నడపాలని ఆశిస్తున్నామన్నారు.

**లింగాల ఎత్తిపోతల నుంచి నీటి విడుదల..**

పాములపాడు మండలం లింగాల ఇరిగేషన్ ద్వారా రైతులకు పంటల సాగుకు ఎగువ కాలువకు నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి , నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య , మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ ముందుగా నీరు ఇస్తే పంటలు మందుగానే చేతికొస్తాయని, ఫలితంగా తుపాన్ల వల్ల పంటనష్టం తప్పుతుందని ఎమ్మెల్యే అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం నీ సస్యశ్యామలం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కష్ట పడుతున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివరాముడు, ఎంపీడీఓ సుమిత్రమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, పార్టీ పరిశీలకులు దేవళ్ల మురళి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, లింగాల సర్పంచ్ మల్లీశ్వరరెడ్డి, స్వాములు, టీడీపీ నాయకులు కాతా రమేష్ రెడ్డి, పలుచాని మహేశ్వర రెడ్డి, పుల్యాల రాజశేఖర్ రెడ్డి, పుల్యాల శ్రీనివాస రెడ్డి, ఒగిలి శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, డీసి చైర్మన్ పరమేశ్వరరెడ్డి,మిడుతూరు మండల పరిశీలకులు నాగముని, చంద్రశేఖర్ రెడ్డి, బాల హనుమన్న, చిన్న నరసింహా, పగిడ్యాల సొసైటి సీఈవో ఖాజా మొహిద్దీన్, మద్దూరు సొసైటి సీఈవో మూర్తుజావలి, మండల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ పట్ల వివక్షను మానండి

**వినతిపత్రాలపై దృష్టి పెట్టడిం**


**బిజెపి నేతలకు వేణుగోపాలాచారి సూచన**

ఆదిలాబాద్: బిజెపి నేతలు ఇక్కడి పాలనపై విమర్శలు మాని కేంద్రం నుంచి సాయం అందించే పనులు చేయాలని కేంద్రమాజీ మంత్రి, కాంగ్రెస్ నేత డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. రాజకీయాలకు ఇది సమయం కాదని బిజెపి నేతలు గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాల గురించి వారు పోరాడితే మంచిదని అన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలో దీనిపై దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపై స్పష్టమైన హామీని ఇవ్వడం ద్వారా ప్రజల్లో పేరు సంపాదించుకోవాలని అన్నారు. అనేక పథకాలకు సంబంధించి సిఎం రేవంత్ రెడ్డి పలుమార్లు కలసి వినతి పత్రాలు సమర్పించినా వాటిపై చర్యలు లేవన్నారు. ఖాజీపేట రైల్ కోచ్ ఫ్యాక్టరీ,ఐటిఐఆర్ బయ్యారం ఉక్కు తదితర హామీల విషయంలో కేంద్రం

మాట తప్పిందని అన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. ఇప్పటికే సిఎం, మంత్రులు పలుమార్లు ఢిల్లీలో ప్రధానిని, కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చారని అన్నారు. అవన్నీ సాధించాలని సూచించారు. నిధుల విడుదలలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇప్పటికైనా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.

ఉత్తేజిత దినపత్రిక





# మరో కొత్త నేషనల్ హైవే నాలుగు లైన్లుగా..

**ఆంధ్రప్రదేశ్:** జాతీయ రహదారుల విస్తరణకు ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోంది. తాజాగా వాకలపూడి నుండి అన్నవరం వరకు నాలుగు లైన్ల రహదారిని రూ.1,040 కోట్లతో నిర్మించనున్నారు. ఈ రహదారి నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించగా, త్వరలో పనులు ప్రారంభించి రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాకినాడ, విశాఖపట్నం ఓడరేవులకు అనుసంధానంగా ఈ రహదారి ఉండనుంది. గతంలో ఆగిపోయిన అచ్చంపేట-సామర్లకోట రహదారి పనులు కూడా తిరిగి ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో మరో నేషనల్ హైవేల విస్తరణ పనులు ఊపందుకుంటున్నాయి. అచ్చంపేట నుంచి సామర్లకోట వరకు నాలుగు వరుసల రహదారి పనులు జరుగుతుండగా.. రాజానగరం నుంచి సామర్లకోట వరకు నిధులతో రోడ్డు విస్తరణ పనులు దాదాపు పూర్తయ్యాయి. తాజాగా వాకలపూడి, అన్నవరం మధ్య నేషనల్ హైవే నాలుగు లైన్లుగా చేసేందుకు భారతమాల పరియోజనలో భాగంగా రూ.1,040 కోట్లతో టెండర్లకు ఆహ్వానించింది. సముద్ర తీరం వెంబడి ఈ కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే కాకినాడ, విశాఖపట్నం ఓడరేవులు అనుసంధానం అవుతాయని చెబుతున్నారు. ఆగస్టు నెలాఖరు నాటికి టెండర్లు ఖరారు చేసి. వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి.. రెండేళ్లలో ఈ హైవే నిర్మాణం పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌లో కాకినాడ జిల్లాను భాగస్వామ్యం చేస్తామన్నారు.. శ్రీకాకుళం జిల్లా మూలపేట నుంచి కాకినాడ పోర్టు వరకు బీచ్ రోడ్డు అభివృద్ధి చేస్తామన్నారు. కాకినాడ బీచ్ దగ్గరలోని వాకలపూడి లైట్ హౌస్ నుండి అన్నవరం వద్ద 16 వరకు రోడ్డు నిర్మిస్తారు. ఈ రోడ్డు కాకినాడ గ్రామీణం, శంఖవరం, యు.కొత్తపల్లి, తొండంగి మండలాల మీదుగా వెళ్తుంది. ఈ హైవే కోసం రైతుల నుంచి 381 ఎకరాలతో పాటు ప్రభుత్వ భూములు కలిపి మొత్తం 454 ఎకరాలు కి అప్పగించారు. గతంలో టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌తో ఒప్పందం చేసుకునే సమయంలో సమస్యలు రావడంతో ఈ హైవే పనులు ఆగిపోయాయి. మళ్లీ ఇప్పుడు ఈ హైవేకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. 2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో కాకినాడ పోర్టును నేషనల్ హైవేలతో కనెక్ట్ చేయాలని.. అచ్చంపేట మీదుగా సామర్లకోట వరకు రోడ్డు నిర్మాణం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రాజానగరం, సామర్లకోట మధ్య రోడ్డు విస్తరణ పనులు చేయగా.. గత ప్రభుత్వ హయాంలో ఈ పనులు ఆగిపోయాయి.

ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం ఈ పనులపై ఫోకస్ పెట్టింది. ఈ మేరకు ఆసియా అభివృద్ధి బ్యాంకు నిధులతో చేపట్టే పనులు ముగింపు దశకు వచ్చాయి. అచ్చంపేట నుంచి సామర్లకోట మధ్య రోడ్డు పనులు స్పీడ్ అందుకున్నాయి. ఇప్పుడు వాకలపూడి - అన్నవరం నేషనల్ హైవే పనులు ప్రారంభించనున్నారు.

# ఆ హైవేలో రాత్రిళ్లు లారీలు ఆపాలంటే..

**ఏపీ:** హైవేలపై లారీ డ్రైవర్లు బెంబేలెత్తిపోతున్నారు.. వారిని కొత్త సమస్య వెంటాడుతోంది. హైవేపై రాత్రిళ్లు లారీ ఆపితే నిద్రలేచేసరికి ట్యాంకులు ఖాళీ అవుతున్నాయట. ఎవరీ దొంగలు? ఎందుకీ దారుణాలు? అద్దంకి-నార్కట్‌పల్లి హైవేపై డీజిల్ దొంగల ముఠా హల్ చల్ చేస్తోంది. నిత్యం వాహనదారులను బెదిరించి దోచుకుంటున్నారు. పోలీసులు రంగంలోకి దిగి గస్తీ ముమ్మరం చేశారు. అసలు ఈ ముఠా ఎలా పనిచేస్తుంది? వీరి వెనుక ఎవరున్నారు? అనేది తేల్చడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

ఏపీ మీదుగా వెళ్లే ఆ హైవేలో లారీ ఆపాలంటేనే డ్రైవర్లు భయపడుతున్నారట.. అందులో రాత్రిళ్లు అయితే వణికిపోతున్నారట. ఏం జరిగిందని ఆరా తీస్తే అసలు మ్యాటర్ తెలిసింది. హైవేలో రాత్రి వేళల్లో రోడ్ల పక్కన ఆపేసిన లారీలు, బస్సులు, టిప్పర్లు, భారీ ట్రక్కులు, పొక్లెయిన్‌లలో డీజిల్ మాయం చేస్తున్నారు. ఒకవేళ ఎవరైనా అడ్డుకుంటే వారిని బెదిరిస్తున్నారు.. అంతేకాదు దాడులు చేస్తున్నారు.. అందుకే ఆ హైవేలో వెళ్లాలంటే ఆలోచిస్తున్నారట. ఒంగోలు వైపు నుంచి హైదరాబాద్ వెళ్లే.. అద్దంకి-నార్కట్‌పల్లి హైవేలో ఇలా తరచూ డీజిల్ దొంగతనాలు జరుగుతున్నాయంటున్నారు.

ఓ ముఠా నాలుగైదేళ్లుగా డీజిల్ దొంగతనాలు చేస్తున్నారని చెబుతున్నారు. వీరంతా చదువు మధ్యలో ఆపేసి పెయింటర్లుగా, మెకానిక్‌లుగా పనిచేస్తూ విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడి, చెడు వ్యసనాలకు బానిసలయ్యారట. డబ్బు సంపాదించడానికి ఇలాంటి దొంగతనాలకు పాల్పడుతున్నారని గుర్తించారట. ఈ గ్యాంగ్ అద్దెకు కారు తీసుకుని రాత్రి వేళల్లో హైవేలపై తిరుగుతూ ఒంటరిగా ఉండే వాహనాలను టార్గెట్ చేస్తున్నారట. లారీలు, ఇతర వాహనాల ఆయిల్ పైపులు కత్తిరించి డబ్బాల్లో డీజిల్ నింపుతున్నారట.. ఒకవేళ ఎవరైనా వాహనాల డ్రైవర్లు అడ్డుకుంటే కత్తులు చూపి చంపేస్తామని బెదిరిస్తున్నారట. ఈ గ్యాంగ్ హైవేలో వాహనాల నుంచి దొంగిలించిన డీజిల్‌ను ఇసుక రవాణా చేసే లారీలు, ట్రాక్టర్ల వారికి లీటరు రూ.70 చొప్పున అమ్మేసి క్యాష్ చేసుకుంటున్నారట.

గతంలోనే వీరిపై నకరికల్లు, అమరావతి, రాజుపాలెం, పెదకూరపాడు పోలీస్ స్టేషన్లలో చాలా కేసులు ఉన్నట్లు చెబుతున్నారు. కొండమోడు, నకరికల్లు, పిడుగురాళ్ల, చిలకలూరిపేట ప్రాంతాల్లో ఈ తరహా డీజిలు చోరీలు ఎక్కువగా చేసినట్లు పాత రికార్డులు చెబుతున్నాయట. పాపం కొందరు లారీ డ్రైవర్లు ఫుల్ ట్యాంక్ చేయించి అలా హైవే పక్కకు ఆపుకుని నిద్రలోకి జారుకున్నారు.. దొంగలు డీజిల్ మొత్తాన్ని కాజేశారు.. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలాంటి ఘటనలు చాలానే జరిగాయంటున్నారు. అయితే ఈ డీజిల్ చోరీలపై పోలీసులు స్పందించారు.. డీజిల్ దొంగతనం చేసినట్లు విచారణలో గుర్తించామని.. ఆయిల్ దొంగల ముఠాకు బ్రేకులు వేస్తామంటున్నారు. అంతేకాదు రాత్రి సమయంలో గస్తీ పెంచుతామన్నారు..చోరీలకు అడ్డుకట్ట వేస్తామంటున్నారు.

# ఎవరిని టార్గెట్ చేసినట్లు?



**ఆంధ్రప్రదేశ్:** మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు జారీ చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. విచారణకు హాజరుకావాలని సిట్ ఆదేశించగా, ఆయన భగవద్గీతలోని 'కర్మణ్యే వాధికారస్తే' శ్లోకాన్ని ట్వీట్ చేశారు. గతంలోనూ సిట్ విచారణకు హాజరైన సాయిరెడ్డి, తాజాగా మరోసారి పిలవడంతో ఈ వ్యవహారం మరింత ఆసక్తికరంగా మారింది. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన ఆయనకు సిట్ నోటీసులు జారీ చేయడం గమనార్హం.

మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇవాళ ఆయన విజయవాడలోని సిట్ కార్యాలయానికి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే ఈ క్రమంలో మాజీ ఎంపీ చేసిన ట్వీట్ ఆసక్తికరంగా మారింది. విజయసాయిరెడ్డి 'కర్మణ్యే వాధికారస్తే' అంటూ భగవద్గీత శ్లోకాన్ని ప్రస్తావించారు. మాజీ ఎంపీ చేసిన ట్వీట్ ఆసక్తికరంగా మారింది.

మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 179 ప్రకారం సాక్షిగా ఆయనను విచారణకు పిలిచారు. గతంలో ఏప్రిల్ 18న కూడా విజయసాయిరెడ్డి సిట్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఈ కుంభకోణానికి సంబంధించిన ముఖ్యమైన విషయాలను వెల్లడించారు. ఇప్పుడు మరోసారి ఆయన్ను విచారణకు పిలవడం చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో కొత్త మద్యం విధానం కోసం సమావేశాలు జరిగాయి.. ఈ సమావేశాల్లో విజయసాయిరెడ్డి కూడా పాల్గొన్నారని సిట్ గుర్తించినట్లు తెలుస్తోంది. కొన్ని సమావేశాలు ఆయన ఇంట్లోనే జరిగాయని ఆరోపణలు ఉన్నాయట.

వైఎస్సార్‌సీపీలో విజయసాయిరెడ్డి కీలకంగా వ్యవహరించారు. ఆ పార్టీ నుంచి రెండుసార్లు రాజ్యసభ ఎంపీగా అవకాశం వచ్చింది.. అయితే ఇటీవల ఆయన రాజ్యసభ ఎంపీ పదవికి, వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేశారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని.. ప్రశాంతంగా వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. ఇంతలో లిక్కర్ స్కామ్‌లో విజయసాయిరెడ్డికి సిట్ రెండుసార్లు నోటీసులు ఇచ్చింది.

'జగన్ గారికి వ్యతిరేకంగా నేను తిరుపతిలో, వైజాగ్ లో మాట్లాడినట్లు కొన్ని ఊరూ పేరూ లేని పత్రికలు, టీవీ చానళ్ళు చేస్తున్న ప్రచారం నా దృష్టికి వచ్చింది. జగన్ గారికి వ్యతిరేకంగా ఆఫ్ రికార్డ్ గానీ, ఆన్ రికార్డు గానీ నేను ఎక్కడా మాట్లాడలేదు. కోటరీ వల్ల, విభేదించి పార్టీ వదిలానే కానీ, జగన్ గారికి హాని కలిగే విధంగా ప్రవర్తించడం, మాట్లాడడం జరగదు. నేను రాజకీయాల్లో లేను. ఏ రాజకీయ పార్టీతో లేదా ఏ నాయకుడితో నాకు శతృత్వం లేదు. నేను ఏ విషయం మాట్లాడదలచుకున్నా మీడియా ముందు నేరుగా నిస్సంకోచంగా మాట్లాడతా. లేదా నా అధికారిక 'ఎక్స్' ద్వారా తెలియజేస్తా. తెరవెనుక బాగోతాలు, నటనలు, ప్రస్తావనలు ఉండవు. నా పేరిట అవాస్తవాలు ప్రచారం చేయటానికి ఉబలాటపడుతున్న వారు నల్ల కోట్లు వేసుకుని ఎలక్ట్రానిక్ మీడియాలో చేస్తున్న ప్రచారాలను, చెత్త పత్రికల్లో రాస్తున్న రాతలను నమ్మవద్దని కోరుతున్నాను' అంటూ ఇటీవల విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

# జనసేన పార్టీ మహిళా నేత సస్పెండ్..

**తిరుపతి:** జిల్లా శ్రీకాళహస్తిలో జనసేన కార్యకర్త హత్య కలకలం రేపింది. చెన్నైలోని కూవం నది వద్ద రాయుడు మృతదేహం లభ్యమవగా, పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో శ్రీకాళహస్తి జనసేన ఇంఛార్జ్ కోట వినుత, ఆమె భర్తతో సహా ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు. రాయుడు గతంలో వినుతకు వ్యక్తిగత సహాయకుడిగా పనిచేయడం గమనార్హం.

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త హత్య కలకలం రేపింది. ఈ నెల 8న శ్రీనివాసులు అలియాస్ రాయుడు మృతదేహాన్ని చెన్నైలోని కూవం నది సమీపంలో పోలీసులు గుర్తించారు. అతడి చేతి మీద జనసేన పార్టీ సింబల్‌తో పాటుగా వినుత పేరు కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. విచారణలో ఈ నెల 8వ తేదీన రాయడిని హత్య చేసి నదిలో పడేసినట్లుగా తెలుస్తోంది.. అతడ్ని హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.



చెన్నై పరిధిలోని మింట్ పోలీస్ స్టేషన్ లో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ కేసులో శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇంఛార్జ్ కోట వినుతతో పాటు ఆమె భర్త చంద్రబాబు సహా ఐదుగుర్ని చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. వారందర్ని చెన్నై నుంచి శ్రీకాళహస్తి తీసుకొచ్చి విచారణ చేస్తున్నారు. రాయుడు హత్యకేసులో వినుతను అరెస్ట్ చేయడం సంచలనంగా మారింది. బొక్కసంపాలెం గ్రామానికి చెందిన రాయుడు శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ కోట వినుతకు డ్రైవర్‌గా, ఆమెకు వ్యక్తిగత సహాయకుడిగా

కూడా పని చేస్తున్నారు.. అతడు నమ్మకమైన వ్యక్తిగా ఉన్నారు. అయితే వినుతను అరెస్ట్ చేసిన కొద్దిసేపటికే జనసేన పార్టీ ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

జూన్ 21వ తేదీన వినుత ఉన్నట్టుండి ఓ బహిరంగ ప్రకటన చేశారని.. రాయుడు చేసిన ద్రోహానికి విధుల నుంచి తొలగిస్తున్నట్లు అటు పేపర్‌తో పాటుగా ఇటు సోషల్ మీడియా ద్వారా అందరికి తెలియజేశారట. ఇక మీదట శ్రీనివాసులుకి, తమకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారట. ఇంతలోనే రాయుడు శవమై కనిపించడం.. ఈ కేసులో వినుతన చెన్నై పోలీసులు అరెస్ట్ చేయడం చర్చనీయాంశమైంది. రాయుడు హత్య గురించి చెన్నై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ అరెస్ట్ ఎపిసోడ్‌కు సంబంధించిన పూర్తి సమాచారం రావాల్సి ఉంది.

కొద్దిరోజులుగా జనసేన పార్టీ ఇంఛార్జ్‌లు వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. ఇటీవల ఒకరిద్దరు ఇంఛార్జ్‌లను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.. మరికొందర్ని ఇంఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించారు. ఇంతలో శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇంఛార్జ్‌గా ఉన్న వినుతను పోలీసులు అరెస్ట్ చేయడం కలకలం రేపింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దర్శనం కోసం వచ్చి ఇంత బండ వేస్తారా?

కేంద్ర మంత్రి బండి సంజయ్ తిరుమల పర్యటనలో టీటీడీలో అన్యమత ఉద్యోగుల గురించి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. టీటీడీలో వెయ్యి మంది అన్యమత ఉద్యోగులున్నారని, వారిని తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బండి సంజయ్ ఆరోపణలకు ఆధారాలు చూపాలని ఆయన సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం దీనిపై స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.



కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇటీవల తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమత ఉద్యోగులు గురించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు.. ఇప్పుడు రాజకీయంగా మంట పుట్టిస్తున్నాయి. బండి సంజయ్ వ్యాఖ్యలపై టీటీడీ మాజీ ఛైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత భూమన కరుణాకర్ రెడ్డి మండిపడుతున్నారు. బండి సంజయ్ తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి వచ్చారా లేక.. టీటీడీపై బండ లాంటి నింద వేయడానికి వచ్చారా అని భూమన కరుణాకర్ రెడ్డి మండిపడుతున్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో (టీటీడీ) వేయి మంది అన్యమత ఉద్యోగులు ఉన్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. వీరిని వెంటనే తొలగించాలని కోరారు. అయితే బండి సంజయ్ వ్యాఖ్యలను తాను ఆక్షేపిస్తున్నట్లు భూమన కరుణాకర్ రెడ్డి చెప్తున్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్‌గా బండి సంజయ్ వ్యాఖ్యలను తప్పుబడుతున్నానని అన్నారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తిరుమల శ్రీవారి ఆలయంపై దాడిలా ఉందని.. శ్రీవారి దర్శనం కోసం వచ్చి దర్శనం చేసుకుని తిరిగి వెళ్లకుండా.. టీటీడీపై బండ వేయడం ఎంత వరకూ సమంజసం అని భూమన ప్రశ్నించారు. టీటీడీలో 22 మంది అన్యమత ఉద్యోగులు ఉన్నారని టీటీడీ ఆరు నెలల క్రితం చెప్తే.. బండి సంజయ్ మాత్రం వేయి మంది ఉన్నారంటున్నారని అన్నారు.

బండి సంజయ్ వ్యాఖ్యల వెనుక తిరుమల శ్రీవారి ఆలయ పవిత్రతను దెబ్బతీయాలనే కుట్ర ఉందేమోనని భూమన కరుణాకర్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు ఆధారాలు చూపాలని.. భూమన కరుణాకరరెడ్డి ఛాలెంజ్ చేశారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపట్ల కూటమి సర్కారు ఏం సమాధానం చెప్తుందని భూమన కరుణాకర రెడ్డి ప్రశ్నించారు.

టీటీడీలో అన్యమత ఉద్యోగులు విషయంపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తున్నారా లేక ఖండిస్తున్నారో చెప్పాలని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బండి సంజయ్ వ్యాఖ్యలు చేసి 24 గంటలు గడుస్తున్నా అటు చంద్రబాబు, ఇటు పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

# ఆయన్ను మార్చేశారు



**ఏపీ:** 2024 ఎన్నికల ఓటమి తర్వాత వైఎస్సార్‌సీపీ కీలక మార్పులు చేస్తోంది. ఇందులో భాగంగా ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా కరణం ధర్మశ్రీని నియమించారు. వయోభారం కారణంగా మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజును తొలగించి, ధర్మశ్రీకి బాధ్యతలు అప్ప గించారు. గతంలో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ధర్మశ్రీ, 2014లో వైఎస్సార్‌సీపీలో చేరారు. చోడవరం నుంచి గతంలో గెలిచినప్పటికీ, ఇప్పుడు ఎలమంచిలికి సమన్వయకర్తగా నియమించడం గమనార్హం.

2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత వైఎస్సార్‌సీపీ పలు కీలక మార్పులు, చేర్పులు చేస్తోంది. నియోజకవర్గాల ఇంఛార్జ్‌లు, పార్టీ కమిటీలు, అనుబంధ విభాగాలను నియమిస్తున్నారు. తాజాగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లాకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా కరణం ధర్మశ్రీని నియమించారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజును సమన్వయకర్త పదవి నుంచి తొలగించి ధర్మశ్రీకి బాధ్యతలు అప్పగించారు. వయోభారం కారణంగా కన్నబాబురాజు తప్పుకోవడంతో చేసినట్లు తెలుస్తోంది. కన్నబాబురాజుకు పార్టీలో వేరే బాధ్యతలు అప్పగించలేదు.

మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు వయసు పైబడటంతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల తాడేపల్లిలో జరిగిన వైఎస్సార్‌సీపీ సమావేశంలో కన్నబాబురాజు స్వయంగా తన వయోభారం గురించి ప్రస్తావించారు. కరణం ధర్మశ్రీకి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించాలని కన్నబాబు రాజు కోరినట్లు తెలుస్తోంది. ఎలమంచిలి ఎంపీపీ బి.గోవింద్, పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ సమన్వయకర్త పదవిని ఆశించారు.. కానీ సామాజిక సమీకరణాల దృష్ట్యా ధర్మశ్రీని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

కరణం ధర్మశ్రీ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. 2004 ఎన్నికల్లో మాడుగుల నుంచి పోటీచేసి టీడీపీ అభ్యర్థి రెడ్డి సత్యనారాయణపై గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2009 ఎన్నికల్లో చోడవరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి టీడీపీ అభ్యర్థి కలిదిండి సూర్య నాగ సన్యాసి రాజు చేతిలో ఓడిపోయారు. ధర్మశ్రీ 2014 ఎన్నికలకు ముందు వైఎస్సార్‌సీపీలో చేరి చోడవరం నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆయన 2019 అసెంబ్లీ ఎన్నికల్లో చోడవరం నుంచి పోటీచేసి టీడీపీ అభ్యర్థి కలిదిండి సూర్య నాగ సన్యాసి రాజుపై విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో మళ్లీ చోడవరం నుంచి పోటీచేసి టీడీపీ అభ్యర్థి కలిదిండి సూర్యనాగ సన్యాసి రాజు చేతిలో ఓడిపోయారు. అయితే వైఎస్సార్‌సీపీ చోడవరం నియోజకవర్గం కాకుండా ఎలమంచిలి నియోజకవర్గానికి పంపించడం ఆసక్తికరంగా మారింది.

# ఆ భూముల్ని రిజిస్ట్రేషన్ చేయరు..



**ఆంధ్రప్రదేశ్:** ప్రభుత్వం ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల నిలుపుదల గడువును మరోసారి పొడిగించిం ది. గతంలో ఎసైన్డ్ భూముల తొలగింపులో అక్రమాలు జరిగాయనే ఆరోప ణలపై విచారణ జరుగుతోంది. మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. మరోవైపు, ఆస్తుల రిజిస్ట్రేషన్లలో అక్రమాలను రద్దు చేసే అధి కారాన్ని కలెక్టర్ నేతృత్వంలోని కమిటీకి ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు! ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరోసారి ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల నిలుపుదల గడువును పొడిగించింది. ఈ మేరకు ఈ భూముల రిజిస్ట్రేషన్‌లను మరో రెండు నెలలు పొడిగిస్తూ రెవెన్యూ శాఖ నిర్ణయం తీసుకుం ది.. ఈ మేరకు స్పెషల్ సీఎస్ జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిషిద్ధ జాబితా నుంచి ఎసైన్డ్ భూములను తొలగించడంలో అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈ అంశంపై ప్రభుత్వం విచారణ చేస్తోంది.. దీనికి సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం అక్టోబరులో ప్రభుత్వానికి నివేదిక అందజేయనుంది. అందుకే రిజిస్ట్రేషన్ల నిలుపుదల గడువును పొడిగించారు.

గత ప్రభుత్వ హయాంలో దాదాపు 5 లక్షల ఎకరాల ఎసైన్డ్ భూములను నిషిద్ధ జాబితా నుంచి తొలగించారు. అయితే నిబంధనల ప్రకారం 20 ఏళ్లు దాటిన భూములను మాత్రమే తొలగించాల్సి ఉంటంది. కానీ గత ప్రభుత్వం ఆ నిబంధనలను ఉల్లంఘించగా.. దాదాపు 25 వేల ఎకరాలకు రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయని కూటమి ప్రభుత్వం చెబుతోంది. ఈ అంశంపై ప్రభుత్వం విచారణ చేస్తుండగా.. భూ సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీన కూడా ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అక్టోబర్ నాటికి ఫ్రీహోల్డ్ భూముల వ్యవహారంపై ప్రభుత్వానికి తుది నివేదిక ఇస్తుంది. ఆ తర్వాత ఈ భూముల అంశంపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్తుల రిజిస్ట్రేషన్లలో అక్రమాలు జరిగితే వాటిని రద్దు చేసే అధికారాన్ని కలెక్టర్ నేతృత్వంలోని కమిటీకి ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రపతి ఆమోదం పొందిన బిల్లు అమల్లోకి వచ్చింది. ఫోర్జరీ డాక్యుమెంట్లతో జరిగే అక్రమ రిజిస్ట్రేషన్లను అడ్డుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే, బ్రాండెడ్ కంపెనీలతో వ్యాపారం చేసే ఒప్పందాలపై స్టాంప్ డ్యూటీని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం సివిల్ కోర్టులకు మాత్రమే అక్రమ ఆస్తుల రిజిస్ట్రేషన్లను రద్దు చేసే అధికారం ఉంది. 2023 మార్చి 20న అక్రమ ఆస్తుల రిజిస్ట్రేషన్లను నిరోధించడానికి జాతీయ రిజిస్ట్రేషన్ చట్టం-1908ను సవరించగా.. బిల్లును శాసనసభ ఆమోదించింది. తాజాగా రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. 'ఒకవేళ ఏవైనా రిజిస్ట్రేషన్లు అక్రమంగా జరిగాయని ఫిర్యాదులు వస్తే.. జిల్లా రిజిస్ట్రార్ వాటిని పరిశీలిస్తారు.. ఆధారాలు ఉంటే కలెక్టర్ నేతృత్వంలోని కమిటీకి సిఫార్సు చేస్తారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్, జిల్లా రిజిస్ట్రార్, ఇతర అధికారులు ఉంటారు. నిషిద్ధ జాబితాలో ఉన్న భూములకు రిజిస్ట్రేషన్ చేసినా, ఒకే ఆస్తికి రెండుసార్లు రిజిస్ట్రేషన్ చేసినా, కోర్టు అటాచ్‌మెంట్‌లో ఉన్న వాటికి రిజిస్ట్రేషన్ చేసినా సబ్-రిజిస్ట్రార్లకు మూడేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. ఒకవేళ సబ్-రిజిస్ట్రార్ వల్ల కొనుగోలుదారులకు నష్టం వాటిల్లితే ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది' అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# వారికి నిరుద్యోగ భృతి.. నెలకు రూ.3000

**ఏపీ:** ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 590 మంది వేదపండితులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. శనివారం ఏపీ దేవాదాయ శాఖ, తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు సంయుక్త సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో నిరుద్యోగులుగా ఉన్న 590 మంది వేదపండితులకు నెలకు రూ.3000 చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వనున్నట్లు ఆనం ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని వేదపండితులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని నిర్ణయించింది. ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. మన రాష్ట్రంలో 590 మంది వేదపండితులు ఉపాధి లేక నిరుద్యోగులుగా ఉన్నారని ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. 590 మంది వేదపండితులకు నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3000 ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ), ఏపీ దేవాదాయ శాఖ శనివారం సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగానే ఏపీ దేవాదాయశాఖ నిరుద్యోగ భృతి నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశంలో మంత్రితో పాటుగా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రామనారాయణరెడ్డి.. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వివరించారు. తిరుమల శ్రీవాణి ట్రస్టు నిధులపై టీటీడీ నిర్ణయం తీసుకుంటామని చెప్పిందని తెలిపారు. అలాగే విజయవాడ దుర్గ గుడికి మరో రోడ్డు వేయటానికి సహకరించాలని టీటీడీని కోరారు. టీటీడీలో అన్యమతస్థులు ఉన్నమాట వాస్తవేమన్న ఆనం రామనారాయణరెడ్డి.. కేంద్ర మంత్రి బండి సంజయ్ 1000 మంది అన్యమతస్థులు ఉన్నారంటూ చేసిన వ్యాఖ్యలపై విచారణ జరుగుతోందన్నారు. తిరుమల తిరుతి దేవస్థానం పరిధిలోని స్కూళ్లు, కాలేజీలలో 192 పోస్టుల భర్తీపై చర్చించినట్లు వివరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం, దేవాదాయ శాఖ ఉమ్మడి సమావేశంలోకామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధుల విడుదలపైనా చర్చ జరిగింది. అలాగే తిరుమల శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్న ఆలయాల వివరాలపైనా చర్చించారు.ఆలయాల పునరుద్ధరణ, పరిరక్షణ, పురోగతి వంటి ముఖ్యమైన అంశాలపై సంయుక్త సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

## ఐదేళ్ల పాటు సేవలు అందించనున్న మాజీ ఎంపీ

మహబూబ్‌నగర్: మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మకమైన కాన్‌స్టిట్యూషన్ క్లబ్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ పదవిలో ఆయన ఐదేళ్లపాటు కొనసాగనున్నారు. 1947లో ఏర్పాటైన ఈ క్లబ్, ఎంపీలు, మాజీ ఎంపీల సమావేశాలకు వేదిక. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అధ్యక్షుడిగా ఉన్న ఈ సంస్థకు జితేందర్‌రెడ్డి ఎన్నిక కావడం ఆయన రాజకీయ ప్రస్థానంలో ముఖ్య మైలురాయి. ఇది ఆయనకు దక్కిన గొప్ప గౌరవం.

న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మకమైన కాన్‌స్టిట్యూషన్ క్లబ్ కోశాధికారిగా మహబూబ్‌నగర్ మాజీ ఎంపీ, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ కీలక పదవిలో జితేందర్‌రెడ్డి ఐదేళ్లపాటు కొనసాగనున్నారు. 1947లో భారత



రాజ్యాంగ సభ సభ్యులచే ఏర్పాటు చేయబడిన ఈ క్లబ్, ప్రస్తుతం పార్లమెంటు ఉభయ సభలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, మాజీ ఎంపీలు సమావేశాలు, చర్చలు నిర్వహించు కోవడానికి ఒక ముఖ్యమైన వేదికగా ఉపయోగపడుతుంది. ఈ సంస్థకు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అధ్యక్షుడిగా, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ వైస్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి ప్రతిష్టాత్మక సంస్థలో కోశాధికారిగా జితేందర్‌రెడ్డి ఎన్నిక కావడం ఆయన రాజకీయ ప్రస్థానంలో ఒక మైలురాయిగా చెప్పవచ్చు.

ఏపీ జితేందర్‌రెడ్డి సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉన్నారు. వివిధ హోదాల్లో ప్రజలకు సేవలందించారు. ఆయన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1999లో మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున ఎంపీగా గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టారు. ఆ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన చురుకైన పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం ఉధృతమయ్యాక, జితేందర్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర సమితి (ప్రస్తుత బీఆర్ఎస్)లో చేరారు. తెలంగాణ వాదానికి మద్దతుగా నిలిచారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి మరోసారి ఎంపీగా విజయం సాధించారు. పార్లమెంటులో తెలంగాణ ప్రయోజనాల కోసం గట్టిగా తన వాదనను వినిపించారు. 2019 ఎన్నికల తర్వాత ప్రత్యక్ష రాజకీయాల నుంచి కాస్త పక్కకు జరిగినా.. ఆయనకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు అప్పగించారు. ఈ పదవిలో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వానికి విలువైన సలహాలు, సూచనలు అందించారు. అనంతరం బీజేపీలో చేరారు. ఆ పార్టీలో చురుగ్గా వ్యవహరించారు.

## చనిపోయాడనుకున్న వ్యక్తి బతికే ఉన్నాడు

వరంగల్: ఎంజీఎం ఆసుపత్రిలో పోలీసుల నిర్లక్ష్యం వల్ల తీవ్ర గందరగోళం నెలకొంది. మైలారం గ్రామానికి చెందిన గోక కుమారస్వామి మరణించాడని భావించి, ఆయన కుటుంబానికి మరొకరి మృతదేహాన్ని అప్పగించారు. కుటుంబ సభ్యులు దహన సంస్కారాలకు సిద్ధమవుతుండగా.. మృతదేహం తమవారిది కాదని, చేతిపై ఉన్న పచ్చబొట్టు లేదని గుర్తించారు. అసలు ట్విస్ట్ ఏంటంటే కుమారస్వామి బతికే ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఎంజీఎం ఆసుపత్రిలోని ఐడీ వార్డులో చికిత్స పొందుతున్నారు. చనిపోయిన వ్యక్తి ఎవరు? ఈ పొరపాటు ఎలా జరిగిందనే దానిపై విచారణ జరుగుతోంది. ఈ ఘటన ఆసుపత్రి, పోలీసుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి అవుట్‌పోస్టు పోలీసుల నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఒక సంఘటన తీవ్ర గందరగోళానికి, ఆశ్చర్యానికి దారితీసింది. ఒకరి మృతదేహాన్ని మరొకరికి అప్పగించిన ఘటనలో చనిపోయాడనుకున్న వ్యక్తి బతికే ఉన్నాడని తెలిసి అంతా అవాక్కయ్యారు.

మైలారం గ్రామానికి చెందిన గోక కుమారస్వామి (50) చాలా కాలం క్రితం ముంబై వెళ్లి, అక్కడే రమ అనే యువతిని వివాహం చేసుకున్నారు. వారికి ఒక కుమార్తె కూడా ఉంది. సుమారు 20 ఏళ్ల క్రితం విభేదాల కారణంగా దంపతులు విడిపోయారు. రమ మైలారంలో నివసిస్తుండగా.. కుమారస్వామి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నారు. మూడు రోజుల క్రితం తొర్రూరులోని బజాజ్ షోరూం సమీపంలో ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండగా.. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు 108 అంబులెన్స్ సహాయంతో ఆ వ్యక్తిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఆ వ్యక్తి మృతి చెందాడు.

ఈ సమాచారాన్ని తొర్రూరు పోలీసులు కుమారస్వామి బంధువులకు తెలిపారు. మృతుడు కుమారస్వామి అని భావించి ఆయన భార్య రమ, ఇతర కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రికి వచ్చారు. తొర్రూరు పోలీసులు శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని వారికి అప్పగించారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లి దహన సంస్కారాలకు ఏర్పాట్లు చేస్తుండగా ఊహించని ట్విస్ట్ చోటు చేసుకుంది.

కుటుంబ సభ్యులు మృతదేహాన్ని పరిశీలించగా.. అది తమవారిది కాదని గుర్తించారు. ముఖ్యంగా, కుమారస్వామి చేతిపై 'శ్రీ' అనే పచ్చబొట్టు ఉండేది, అది ఈ మృతదేహంపై లేకపోవడాన్ని గమనించారు. దీంతో వారు షాకయ్యారు. వెంటనే అదే వాహనంలో మృతదేహాన్ని తిరిగి ఎంజీఎం మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యులు అక్కడి సిబ్బందిని ప్రశ్నించగా శనివారం రమ్మని చెప్పడంతో వెనుదిరిగారు. అయితే, అసలు ట్విస్ట్ ఇక్కడే ఉంది. చనిపోయాడనుకున్న గోక కుమారస్వామి బతికే ఉన్నారని.. ప్రస్తుతం ఎంజీఎం ఆసుపత్రిలోని ఐడీ వార్డులో చికిత్స పొందుతున్నారని తెలిసింది. ఈ

విషయం తెలియగానే కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు అందరూ అవాక్కయ్యారు. పోలీసుల తప్పిదం కారణంగా మృతదేహం తారుమారైందని తెలిసింది. అయితే అసలు చనిపోయిన వ్యక్తి ఎవరో, అపస్మారక స్థితిలో ఆసుపత్రికి తరలించబడిన అసలైన కుమారస్వామి ఎలా ఉన్నాడో అనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటన ఎంజీఎం ఆసుపత్రిలో శవాల నిర్వహణలో, పోలీసుల నిర్లక్ష్యంలో ఉన్న లోపాలను స్పష్టం చేసింది. ఇలాంటి పొరపాట్లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రేవంత్ టీంలో టాప్ 3 పెర్ఫార్మెన్స్ మంత్రులు వీరే..!



తెలంగాణ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన 19వ కేబినెట్ సమావేశంలో మంత్రుల పనితీరుపై సమీక్ష జరిగినట్లు తెలిసింది. ఈ రివ్యూలో భట్టి విక్రమార్క (ఆర్థిక, ఇంధన శాఖ), డి. శ్రీధర్ బాబు (ఐటీ, పరిశ్రమలు), పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ, గృహ నిర్మాణం) టాప్ పర్ఫార్మర్లుగా నిలిచినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. పలువురు మంత్రులు అంచనాలు అందుకోలేకపోయినట్లు తెలిసింది. ఆ వివరాలేంటో ఇప్పుడు చూద్దాం.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగిన 19వ కేబినెట్ సమావేశంలో మంత్రుల పనితీరుపై శాఖలవారీగా సమీక్ష జరిగినట్లు తెలిసింది. గత 18 కేబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలులో కొందరు మంత్రులు తమ సహచరులు, ముఖ్యమంత్రిని సైతం అధిగమించి అద్భుతమైన పనితీరును కనబరిచినట్లు సమాచారం. రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కేబినెట్ రిపోర్ట్ కార్డ్ తయారు చేయించారని.. అందులో మంత్రుల పనితీరుకు సంబంధించిన రిపోర్టును అధికారులు నివేదిక రూపంలో ఇచ్చినట్లు తెలిసింది. తెలంగాణ మంత్రుల మార్కుల పట్టిక తయారు చేయగా.. ఎవరు పాస్, ఎవరు ఫెయిల్? అనే విషయాలు తెలుసుకుందాం. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, సమాచార, పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తమ సహచరుల కంటే ముందు వరుసలో ఉన్నారు.

ఉపముఖ్యమంత్రిగా, ఇందన శాఖను పర్యవేక్షిస్తున్న భట్టి విక్రమార్క గ్రీన్ ఎనర్జీతో సహా ముఖ్యమైన ఇంధన విధానాలను రూపొందించడంలో, సౌర, జల విద్యుత్ ఉత్పత్తిలో ఇతర రాష్ట్రాలతో ఒప్పందాలను ఖరారు చేయడంలో, పెరుగుతున్న ఆర్థిక అవసరాలను తీర్చడానికి వనరులను సమీకరించడంలో విజయం సాధించారు. వేసవిలో గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను తీర్చడం, దేశీయ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అందించడం వంటివి కేబినెట్ సమావేశాల్లో ఆమోదించిన విధానాల ప్రకారం జరగడం ప్రశంసలు అందుకుంది.

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పరిశ్రమల స్థాపనకు ప్రపంచ పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా కేబినెట్ నిర్ణయాలను అమలు చేయడంలో చురుకైన పాత్ర పోషించారు. పెట్టుబడులకు గమ్యస్థానంగా రాష్ట్రాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించారు. భూ భారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం, ఇందిరమ్మ ఇళ్లను వేగవంతంగా నిర్మించడం ద్వారా మంత్రి పొంగులేటి తన బాధ్యతలను పూర్తి చేశారు. ఈ ముగ్గురు టాప్3లో కొనసాగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖలను నిర్వహిస్తున్నప్పటికీ.. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు అమలులో వెనుకబడ్డారు. నిధుల కొరత, మూసీ నది వెంబడి ఉన్న కాలనీల తరలింపులో అనేక అడ్డంకులు ఎదుర్కొన్నారు. అయితే, విద్య, హోం శాఖలను కూడా తన వద్ద ఉంచుకున్న ముఖ్యమంత్రి.. ఉపముఖ్యమంత్రి సహాయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను స్థాపించడంలో మంచి ఫలితాలను సాధించారు. శాంతిభద్రతలను పటిష్టం చేయడానికి, సైబర్ నేరాలను అరికట్టడానికి హోం శాఖ తీసుకున్న విధాన నిర్ణయాలు మంచి ఫలితాలనిచ్చాయి.

### ఇతర మంత్రుల పనితీరు

పౌరసరఫరాల శాఖను పటిష్టం చేయడంలో సన్న బియ్యం పంపిణీని అమలు చేయడంలో సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయం సాధించినప్పటికీ.. ఇరిగేషన్ మంత్రిగా నీటిపారుదల రంగంలో లక్ష్యాలను చేరుకోలేకపోయారని సంబంధిత వర్గాలు తెలిపాయి. రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రిపోర్టు కార్డులో వెనకబడ్డారు. ముఖ్యంగా (హైబ్రిడ్ అన్యూటీ మోడల్) కింద రహదారి నెట్‌వర్క్ అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలను అమలు చేయడంలో చురుకుగా లేరని తెలిసింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పలు నిర్ణయాలను అమలు చేయడంలో చురుగ్గా ఉన్నప్పటికీ.. వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కొంత నెమ్మదిగా ఉన్నట్లు తెలిసింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సంబంధిత శాఖలు, ముఖ్యంగా ప్లానింగ్ బోర్డు సహకారంతో కుల సర్వేను పూర్తి చేయడంలో చురుగ్గా పని చేశారు.

కొండా సురేఖ (దేవాదాయ శాఖ), సీతక్క (పంచాయతీ రాజ్), జూపల్లి కృష్ణారావు (ఎక్సైజ్, పర్యాటకం), తుమ్మల నాగేశ్వరరావు (వ్యవసాయం) తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా పూర్తి చేశారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు గడ్డం వివేక్ (కార్మిక, ఉపాధి శాఖ), వాకటి శ్రీహరి (పశుసంవర్ధక శాఖ) అడ్లూరి లక్ష్మణ్ (సంక్షేమ శాఖ) తమ తమ శాఖలలో చివరి కేబినెట్ నిర్ణయాలను అమలు చేయడంపై అప్‌డేట్‌లను అందించినట్లు తెలిసింది.

# స్పెషల్ ట్రైన్ సేవలు పొడిగింపు



తిరుమల: శ్రీవారి దర్శనానికి తెలంగాణ నుంచి వెళ్లేవారికి గుడ్‌న్యూస్. చర్లపల్లి- తిరుపతి (07017/ 07018) ప్రత్యేక ట్రైన్ సేవలను ఆగస్టు నెలాఖరు వరకు సౌత్ సెంట్రల్ రైల్వే పొడిగించింది. ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ రైలు చర్లపల్లి నుండి బయలుదేరి మల్కాజిగిరి, కాచి గూడ, మహబూబ్‌నగర్, కర్నూల్ సిటీ, కడప వంటి ముఖ్య స్టేషన్లలో ఆగుతూ తిరుపతి చేరుకుంటుంది. భక్తులు, సాధారణ ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

తెలంగాణ నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు తీపి కబురు. చర్లపల్లి- తిరుపతి- చర్లపల్లి (07017 / 07018) ప్రత్యేక ట్రైన్ సేవలను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు పొడిగించారు. ఈ ట్రైన్ ఆగస్టు నెలాఖరు వరకు నడుస్తుందని చెప్పారు. వాస్తవానికి ఈ రైలు సేవలను జులై నెలాఖరు వరకు మాత్రమే నడపాలని ముందుగా నిర్ణయించారు. అయితే, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రత్యేక రైలు భక్తులకు, సాధారణ ప్రయాణికులకు తిరుపతి యాత్రను మరింత సులభతరం చేస్తోంది. దీని ద్వారా చర్లపల్లితో పాలు పలు ప్రాంతాల నుంచి ప్రజలు నేరుగా తిరుపతికి చేరుకోవచ్చు. ఈ రైలు మార్గమధ్యంలో పలు ముఖ్యమైన స్టేషన్లలో ఆగుతుంది. తెలంగాణలోని మల్కాజిగిరి, కాచిగూడ, ఉమ్దానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, ఏపీలోని కర్నూల్ సిటీ, డోన్, గూటీ, తాడిపత్రి, యర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది.

ఇక చర్లపల్లి హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న ఒక ముఖ్యమైన రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చెందుతోంది. ప్రధాన రైల్వే స్టేషన్లలో రద్దీని తగ్గించడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాన్ని అందించడానికి ఇక్కడ నుండి పలు ప్రత్యేక రైళ్లను అధికారులు నడుపుతున్నారు. తిరుపతికి నడుస్తున్న ప్రత్యేక రైలుతో పాటు, పండుగలు, ప్రత్యేక సందర్భాలలో లేదా రద్దీ ఎక్కువగా ఉండే మార్గాలలో చర్లపల్లె నుండి వివిధ ప్రాంతాలకు అదనపు రైళ్లు నడపబడుతున్నాయి. ప్రస్తుతం చర్లపల్లె నుండి నడుస్తున్న కొన్ని ముఖ్యమైన ప్రత్యేక రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. చర్లపల్లె- కాకినాడ పోర్ట్/ నర్సాపూర్ ట్రైన్ నడుపుతున్నారు. గోదావరి జిల్లాల వైపు ప్రయాణించే వారికి సౌకర్యంగా ఉంటుంది. చర్లపల్లె- సికింద్రాబాద్/ నాందేడ్ ట్రైన్ ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర వైపు వెళ్లే వారికి ప్రత్యామ్నాయంగా ఉంటుంది. వేసవి సెలవులు, పండుగల సమయంలో ప్రముఖ పర్యాటక కేంద్రాలకు కూడా చర్లపల్లి నుంచి ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు.

# చిరుత పులుల కలకలం..

హైదరాబాద్: ఆధ్వర్యంలోని బాలాపూర్ ఆర్‌సీఐ ప్రాంగణంలో చిరుత పులులు సంచరించినట్లు తెలిసింది. దీంతో అధికారులు వెంటనే అటవీశాఖకు సమాచారం అందించారు. ఉద్యోగులు, డిఫెన్స్ ల్యాబ్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

హైదరాబాద్‌లోని రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థకు చెందిన రీసెర్చ్ సెంటర్ ఇమారత్ ప్రాంగణంలో చిరుత పులుల సంచారం తీవ్ర కలకలం రేపింది. బాలాపూర్‌లోని రెండు రోజుల క్రితం ఒక వాచ్‌మెన్ పెద్ద జంతువులను చూసినట్లు, అవి చిరుత పులుల్లా ఉన్నాయని అధికారులకు తెలిపారు. మరుసటి రోజు ఒక శునకం అనుమానాస్పదంగా మృతి చెంది ఉండటంతో చిరుత పులులు ఉన్నాయనే అనుమానాలు మరింత బలపడ్డాయి. దీంతో ఆర్‌సీఐ అధికారులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.

వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న ప్రాంగణం, దట్టమైన వృక్ష సంపద, జలాశయాలతో కూడి ఉండటంతో అటవీ జంతువులకు ఆవాసంగా మారే అవకాశం ఉంది. అటవీ శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగి ఆర్‌సీఐ లోపల విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే, ఎక్కడా చిరుత పులుల జాడ కనిపించలేదు. అయినప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా ఉద్యోగులను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఆర్‌సీఐ ప్రాంగణంలో రెండు చిరుత పులులు తిరుగుతున్నాయన్న సమాచారంతో డిఫెన్స్ ల్యాబ్ స్కూల్ ప్రిన్సిపల్ శుక్రవారం తల్లిదండ్రులకు హెచ్చరికలు జారీ చేశారు. పిల్లలను ఒంటరిగా బయటికి పంపవద్దని, మేనేజ్‌మెంట్ సూచనల మేరకు ఈ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. బాలపూర్ పోలీసులు సైతం అప్రమత్తమై, సంచరిస్తున్న జంతువులు ఏంటో స్పష్టంగా తెలిసే వరకు సిబ్బంది, ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత కొన్నేళ్లుగా హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో, ముఖ్యంగా అటవీ ప్రాంతాలకు ఆనుకొని ఉన్న నివాస, పారిశ్రామిక ప్రాంతాల్లో వన్యప్రాణుల సంచారం పెరుగుతోంది. చిరుత పులులు, నక్కలు, అడవి పందులు వంటి జంతువులు ఆహారం, నీటి అన్వేషణలో మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇది మానవ-వన్యప్రాణుల సంఘర్షణకు దారితీస్తోంది. గతంలో కూడా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, నార్సింగి వంటి ప్రాంతాల్లో చిరుత పులులు సంచరించిన ఘటనలు నమోదయ్యాయి. అటవీ ప్రాంతాలు తగ్గిపోవడం, అక్రమ ఆక్రమణలు, వన్యప్రా ణుల ఆవాసాలు ధ్వంసం కావడం వంటి కారణాలు ఈ సంఘర్షణకు దారితీస్తున్నాయి.

ఈ నేపథ్యంలోనే ఆర్‌సీఐ వంటి కీలకమైన రక్షణ సంస్థ ప్రాంగణంలో చిరుత పులుల సంచారం ఆందోళన కలిగిస్తోంది. అటవీ శాఖ అధికారులు, స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేస్తూ, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని, ప్రజల భద్రతను నిర్ధారించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# మహిళలకు చెక్కుల పంపిణీ

రుణాలు తీసుకున్న మహిళా సంఘాల సభ్యులు మరణిస్తే.. వారి పేరిట ఉన్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తుంది. గత ఏడాదిన్నర కాలంలో మరణించిన 385 మంది సభ్యుల కుటుంబాలకు ప్రమాద బీమా చెక్కులను, 2,502 మంది కుటుంబాలకు రుణ బీమా చెక్కులను నేటి నుంచి పంపిణీ చేయనున్నారు.



తెలంగాణ: ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పింది. ఇందిరా మహిళాశక్తి సంబరాలలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు నేటి నుంచి రూ.344 కోట్ల వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ చేయనుంది. గ్రామీణ సంఘాలకు రూ. 300 కోట్లు, పట్టణ సంఘాలకు రూ. 44 కోట్లు అందజేయనున్నారు. ప్రమాద బీమా కింద మరణించిన సభ్యుల కుటుంబాలకు రూ. 10 లక్షలు, రుణ బీమా కింద రుణాల మాఫీ అందిస్తారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఇందిరా మహిళాశక్తి సంబరాలను పురస్కరించుకుని మహిళా స్వయం సహాయక సంఘాలకు భారీ ఆర్థిక చేయూతను అందించనుంది. వడ్డీలేని రుణాల పథకం కింద రూ. 344 కోట్ల విలువైన చెక్కులను మహిళా సంఘాల సభ్యులకు నేటి నుంచి పంపిణీ చేయనుంది. డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి సీతక్కతో పాటు నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతిని ధులు మహిళా సంఘాలకు చెక్కులను పంపిణీ చేయనున్నారు. ఈ పథకం ద్వారా మహిళా సంఘాలు తీసుకున్న రుణాలపై వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుంది. తద్వారా వారిపై ఆర్థిక భారం తగ్గుతుంది. ప్రభుత్వం ఇటీవల గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థకు రూ. 344 కోట్లు విడుదల చేసింది. ఇందులో రూ. 300 కోట్లు గ్రామీణ మహిళా సంఘాలకు, రూ. 44 కోట్లు పట్టణ మహిళా సంఘాలకు అందజేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో శనివారం నుంచి ఈ నెల 18 వరకు ఈ చెక్కుల పంపిణీ జరుగుతుంది. ఈ నిధులు పంపిణీ చేసిన వెంటనే ఆయా సంఘాల ఖాతాల్లో జమవుతాయి. వడ్డీ చెక్కులతో పాటు, మహిళా సంఘాల సభ్యులకు అమలు చేస్తున్న ప్రమాద బీమా, రుణ బీమా పథకాల చెక్కులను కూడా పంపిణీ చేయనున్నారు.

మహిళా సంఘాల సభ్యులు ప్రమాదవశాత్తూ మరణిస్తే.. వారి కుటుంబానికి బీమా పథకం కింద రూ. 10 లక్షలు అందజేయనున్నారు. రుణాలు తీసుకున్న మహిళా సంఘాల సభ్యులు మరణిస్తే.. వారి పేరిట ఉన్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తుంది. గత ఏడాదిన్నర కాలంలో మరణించిన 385 మంది సభ్యుల కుటుంబాలకు ప్రమాద బీమా చెక్కులను, 2,502 మంది కుటుంబాలకు రుణ బీమా చెక్కులను నేటి నుంచి పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమం తెలంగాణలోని మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, వారి ఆర్థిక స్వావలంబనకు గణనీయంగా దోహదపడుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ చర్యలు మహిళల సాధికారతకు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జీవనోపాధి అవకాశాలను మెరుగుపరచడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు చెబుతున్నారు.

# 500 కోసం తెలంగాణ యువకుడి హత్య



తెలంగాణ: తమిళనాడులోని అరుణాచలంలో గిరి ప్రదక్షిణ చేస్తున్న తెలంగాణ భక్తుడు విద్యా సాగర్ (32) దారుణ హత్యకు గురయ్యాడు. కేవలం రూ.500 కోసం ఆ రాష్ట్రానికే చెందిన ఇద్దరు యువకులు కిరాతకానికి పాల్పడ్డారు. కత్తితో దాడి చేసి పారిపోగా.. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ విద్యా సాగర్ మరణించాడు. నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనతో తెలుగు భక్తుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

తమిళనాడులోని అరుణాచలేశ్వరస్వామి గిరి ప్రదక్షిణకు వెళ్లిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక భక్తుడు దారుణ హత్యకు గురయ్యాడు. యాదాద్రి జిల్లా మోత్కూరు మండలం సౌందరాపురం గ్రామానికి చెందిన విద్యా సాగర్ (32) శుక్రవారం అరుణాచలంలో హత్యకు గురైనట్లు పోలీసులు తెలిపారు. కేవలం రూ.500 కోసం జరిగిన ఈ దారుణం స్థానికంగా చర్చకు దారి తీసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సౌందరాపురం గ్రామానికి చెందిన విద్యా సాగర్ గిరి ప్రదక్షిణ చేస్తున్న సమయంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు అతనిని ఢీకొట్టారు.

దీనిపై విద్యా సాగర్ ప్రశ్నించగా.. ఆ యువకులు అతనిపై తిరగబడ్డారు. డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కత్తితో దాడి చేసి అక్కడి నుండి పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన విద్యా సాగర్‌ను తోటి భక్తులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ అతను మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆ ప్రాంతంలోని నిఘా కెమెరాల రికార్డింగ్‌లను పరిశీలించగా.. తిరువణ్ణామలైకి చెందిన గుగనేశ్వరన్ (22), తమిళరసన్ (25) అనే ఇద్దరు వ్యక్తులు విద్యా సాగర్ నుండి డబ్బు రూ.500 లాక్కొని పారిపోయినట్లు తేలింది. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కాగా, పోస్టుమార్టం తర్వాత విద్యాసాగర్ మృతదేహం స్వగ్రామానికి తరలించారు. కుమారుడి మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ దృష్టం అక్కడున్న వారిచే కంటతడి పెట్టించింది. ఈ దారుణ ఘటనతో అరుణాచలంలో గిరి ప్రదక్షిణ చేసే తెలుగు భక్తుల భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది భక్తులు అరుణాచలం గిరి ప్రదక్షిణలో తెలుగు వారిపై వివక్ష చూపుతున్నారని ఆరోపణలు చేస్తున్నారు. ఆలయ పరిసరాల్లో భద్రతను పటిష్టం చేయాలని, భక్తులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటన అరుణాచలం వంటి పుణ్యక్షేత్రంలో భక్తుల భద్రతపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తింది.

# మీ స్టామినా పెంచి, ఆరోగ్యంగా ఉంచే ఫుడ్స్ ఇవే..!



కొందరికి కొంచెం దూరం నడవగానే, పరిగెత్తగానే ఆయాసం వస్తూ ఉంటుంది, వెంటనే ఓ చోట కూర్చుండి పోతారు. ఇంకొందరికి చిన్నపని చేసినా అలసటగా అనిపిస్తుంది, ఎక్కువసేపు ఏ పనీ చేయలేరు. ఈ సమస్యలు అన్నీ స్టామినా లేకపోవడం వల్ల వస్తాయని నిపుణులు అంటున్నారు. మనం ఏపని చేయడానికైనా స్టామినా అవసరం. శారీరకంగా, మానసికంగా యాక్టివ్‌గా ఫిట్‌గా ఉండటానికి స్టామినా చాలా అవసరం. మంచి స్టామినా బరువు తగ్గడానికి సహాయపడతాయి. స్టామినా ఎక్కువగా ఉంటే.. ఫిజికల్ యాక్టివిటీస్ ఎక్కువసేపు చేయగలం, దీంతో క్యాలరీలు ఎక్కువగా బర్న్ అవుతాయి. స్టామినా పెరగడానికి పోషకా హారం కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మీ డైట్ రకరాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న సమతుల్య ఆహారం చేర్చుకోండి. మీ స్టామినా పెంచడానికి సహాయపడే ఆహార పదార్థాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

అరటిపండ్లు.. అరటిపండ్లలో కార్బోహైడ్రేట్లు, న్యాచురల్ షుగర్స్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మీ శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. అన్ని సీజన్లలో సులభంగా దొరికే.. అరటిపండ్లు మీ స్టామినా పెంచడానికి, మీరు యాక్టివ్‌గా పనిచేయడానికి సహాయపడతాయి. మీ బ్రేక్‌ఫాస్ట్‌లో స్మూతీలా తీసుకోవచ్చు, సాయంత్రం పూట స్నాక్‌గా తీస్నుకోవచ్చు.

ఓట్స్ ఓట్స్‌లో ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, విటమిన్ బి- కాంప్లెక్స్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆహారాన్ని శక్తిగా మార్చడానికి తోడ్పడతాయి. ఓట్స్‌లోని పోషకాలు.. శక్తిని నెమ్మదిగా, స్థిరంగా విడుదల చేస్తాయి. ఓట్స్, బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి. మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఓట్స్ తీసుకుంటే స్టామినా పెంచుకోవచ్చు. ?

క్వినోవా.. క్వినోవాలో ప్రొటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మెగ్నీషియం, ఐరన్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి శరీరానికి స్థిరమైన శక్తిని అందిస్తాయి, ఓర్పును మెరుగుపరచడానికి సహాయపడతాయి. మీ డైట్ తరచు ఇది చేర్చుకుంటే.. స్టామినా మెరుగుపరచుకోవచ్చు.

చియా సీడ్స్..చియా సీడ్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి దీర్ఘకాలిక శక్తిని అందిస్తాయి. చియా సీడ్స్ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి, వాపను తగ్గిస్తాయి. పెరుగు, వోట్మీల్, స్మూతీస్‌పైన చియా సీడ్స్ చల్లుకోండి. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి స్థిరమైన శక్తిని అందిస్తాయి, స్టామినా పెంచుతాయి. రోజూ ఉదయం పూట.. నానబెట్టిన బాదంపప్పులు తినండి. పాలకూరలో ఐరన్, మెగ్నీషియం, అవసరమైన విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది, ఆక్సిజన్ రవాణాను మెరుగుపరుస్తుంది, శక్తి స్థాయిలను పెంచుతుంది. మీ సలాడ్‌లు, శాండ్‌విచ్‌లు, స్టైర్-ఫ్రైస్ లేదా స్మూతీస్‌లో పాలకూరను యాడ్ చేసుకోండి. బీట్‌రూట్‌లో నైట్రేట్‌లు ఎక్కువగా ఉంటాయి, ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. వ్యాయామ పనితీరు, శక్తిని పెంచుతుంది. మీ స్టామినా పెంచుకోవడానికి, రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగండి.

కమల.. కమల పండులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, న్యాచరల్ షుగర్స్ ఉంటాయి. ఇవి శక్తి స్థాయిలను మెరుగుపరుస్తాయి, అలసటను దూరం చేస్తాయి. శక్తిని పెంచుతాయి.

లీన్ ప్రొటీన్ మాంసాలు, గుడ్లు, చేపలు, టోఫూ వంటి ఆహారాలలో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది కండరాలను మరమ్మత్తు చేస్తే, శక్తిని ఉత్పత్తి చేస్తే అమైనో యాసిడ్లను అందిస్తుంది. శక్తిని మెరుగుపరచ౯డానికి, అథ్లెటిక్ పనితీరుకు మద్దతు ఇవ్వడానికి మీ భోజనంలో లీన్ ప్రొటీన్లను చేర్చుకోండి.

గ్రీన్ టీ.. గ్రీన్ టీలో కెఫిన్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీవక్రియను పెంచుతాయి, శక్తిని అందిస్తాయి, ఓర్పును పెంచుతాయి. దాని ప్రయోజనాలను ఆస్వాదించడానికి మీ రెగ్యులర్ టీ బదులుగా గ్రీన్ టీ తాగండి.

# ఇలా క్లీన్ చేస్తే నగలు మెరిసిపోతాయి



బంగారం అంటే చాలా మందికి ఇష్టమే. వీటిని పార్టీలు, ఫంక్షన్లు, పండుగల సమయంలో ఎక్కువగా వేసుకుంటారు. అయితే, కొత్తగా కొన్నప్పుడు ఉన్నంత మెరుపు వాడే కొద్దీ ఉండదు. అలాంటప్పుడు వాటిని క్లీన్ చేయాలి. అందుకోసం కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో చూద్దాం. బంగారు ఆభరణాలను క్లీన్ చేసేందుకు శుభ్రమైన నీటి గిన్నెలో కొద్ది సోప్ వాటర్ వేయండి. అందులో బంగారు నగలను 15 నిమిషాల పాటు నానబెట్టాలి. తర్వాత టూత్ బ్రష్, సాఫ్ట్ బ్రష్‌తో రుద్దండి. తర్వాత కాటన్ క్లాత్‌తో నగలను తుడవండి. మీ బంగారు ఆభరణాలు కొత్తగా మెరుస్తాయి. మీ బంగారు ఆభరణాలు మెరవడానికి స్నానం చేస్తున్నప్పుడు, రెండు వారాలకి ఓ సారి ఇలా చేయండి.







వజ్రాలు, కెంపులు, పచ్చలు మొదలైన బంగారు ఆభరణాలను శుభ్రం చేయడానికి సబ్బు, నీటిని వాడొచ్చు. బంగారు ఆభరణాల్లోని మురికిని తగ్గిస్తుంది. ముత్యాలు మృదువైన పదార్థాలతో తయారు చేస్తారు. కాబట్టి, తేలికపాటి షాంపూతో క్లీన్ చేయండి. దీంతో క్లీన్ చేయడం మంచిది. దాని రంగు కూడా మారదు. కొద్దిగా టూత్ పేస్టు తీసుకుని బ్రష్‌పై పెట్టి నీరు కలిపి నగలపై రుద్దండి.

దీంతో దుమ్ము, ధూళి పోతుంది. మళ్ళీ నగల నుండి మురికిని క్లీన్ చేసేందుకు శుభ్రమైన నీటిలో ముంచిన మృదువైన వస్త్రాన్ని ఉపయోగించండి. టూత్‌పేస్టుతో మురికిని తగ్గిస్తాయి. బంగారు ఆభరణాలు గిన్నెలో ఉంచండి. అవి మునిగేవరకూ గోరువెచ్చని నీరు పోసి. దీని వల్ల ఆర్నమెంట్స్ నుంచి మురికి, జిడ్డు తగ్గుతుంది. ఆభరణాలను వేడి నీటిలో ఉంచి మెత్తని బ్రష్, కాటన్ క్లాత్‌తో క్లీన్ చేయాలి. నగలు ఇంకా జిడ్డుగా ఉంటే మెరుస్తాయి. వీటిని మరువొద్దు.. బంగారు ఆభరణాలను క్లీన్ చేసేటప్పుడు గట్టిగా స్క్రబ్ చేయొద్దు. మెల్లిగా చేయాలి. స్టోన్స్ ఉంటే వాటిని మరీ మెల్లిగా చేయాలి. రాళ్ళతో తయారైన వాటిని ప్రొఫెషనల్స్‌తోనే క్లీన్ చేయాలి. దీనివల్ల మెరుపు వస్తుంది. వీటిని ఎలా పడితే అలా కాకుండా వాటి కోసం కేటాయించిన కంటెయినర్‌లోనే పెట్టాలి.

# మగవారికి బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా..



చాలామంది మగవారిని ఇబ్బందిపెట్టే సమస్యల్లో బట్టతల ఒకటి. నలభై ఏళ్లు దాటిన తర్వాత, ఇలా జుట్టు రాలితే పెద్దగా పట్టించుకోరు. కానీ ఈ రోజుల్లో చిన్నవయస్సులోనే బట్టతల వచ్చేస్తోంది. చిన్నవయస్సులోనో బట్టతల వచ్చియ. వయస్సు మీదపడిన వారిలా కనిపిస్తుంటారు. దీని కారణంగా నలుగురిలో తిరగడానికి సిగ్గుపడుతుంటారు, ఆత్మన్యూనతకు గురవుతుంటారు. జన్యుపం౯మైన, హార్మోన్ కారణాల వల్ల పురుషులలో బట్టతల వచ్చే అవకాశం ఉంది. బట్టతల రావడానికి పురుష హార్మోన్ అయిన టెస్టోస్టిరాన్ జన్యు పరమైన కారణాలతో తలపై చర్మంలో డీ హైడ్రో టెస్టోస్టిరాన్‌గా మారిపోవడంతో వేగంగా వెంట్రుకలు ఊడిపోతాయి. యుక్త వయస్సులో టెస్టోస్టిరాన్ పెరుగుతున్న దశ నుంచే వెంట్రుకలు రాలిపోవడం మొదలవుతాయి. జన్యుపరమైన కారణాలు బట్టతల రావడానికి ప్రధాన కారణమైనప్పటికీ.. మగవారిలో బట్టతల రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

కొన్ని రకాల మందులు వాడితే..కొన్ని రకాల మందులు బట్టతలకు కారణం అవుతాయి. క్యాన్సర్, అధిక రక్తపోటు, డిప్రెషన్, ఆర్థరైటిస్ ట్రీట్మెంట్‌కు వాడే మందులు.. జుట్టు రాలడానికి కారణమవుతాయి. మీరు ఏదైనా మందులు వాడే ముందు.. జుట్టు రాలే ప్రమాదం గురించి వైద్యులతో మాట్లాడండి. కొన్ని సందర్భాల్లో, ప్రత్యామ్నాయ మందులు అందుబాటులో ఉండవచ్చు.

హార్మోన్ల అసమతుల్యత.. ముందుగా చెప్పినట్లుగా హార్మోన్ల అసమతుల్యత, ముఖ్యంగా అధిక పురుషుల బట్టతలకి దోహదం చేస్తుంది. థైరాయిడ్ రుగ్మతలు, హార్మోన్ల చికిత్సల వంటి వైద్య పరిస్థితుల కారణంగా బట్టతల వచ్చే అవకాశం ఉంది. అంతర్లీనంగా ఉన్న హార్మోన్ల సమస్యకు చికిత్స చేయడం వల్ల జుట్టు రాలడాన్ని నివారించవచ్చు లేదా రివర్స్ చేయవచ్చు.

వయస్సు.. పురుషులలో వయస్సు పెరిగే కొద్దీ.. టెస్టోస్టెరాన్ స్థాయిలు క్రమంగా తగ్గుతూ ఉంటాయి. దీని కారణంగా జుట్టు రాలే అవకాశం ఉంది. దీన్ని నివారించలేనప్పటికీ.. ముందే మీ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తే.. హెయిర్ ఫాల్ సమస్యను నివారించవచ్చు. ప్రత్యేకంగా రూపొందించిన జుట్టు సంరక్షణ ఉత్పత్తులను ఉపయోగిస్తే.. మీ జుట్టు రాలకుండా నివారించవచ్చు. పోషకాహార లోపం..

పోషకహారలోపం కారణంగా.. జుట్టు రాలే అవకాశం ఉంది. విటమిన్లు ఎ, సి, డి, ఇ, బయోటిన్, ఐరన్ సమృద్ధిగా ఉండే సమతుల్య ఆహారం తీసుకుంటే.. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది, బట్టతల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఒత్తిడి.. దీర్ఘకాలిక ఒత్తిడి సాధారణ హెయిర్ గ్రోథ్ సైకిల్‌కు అంతరాయం కలిగిస్తుంది, ఫలితంగా హెయిర్ ఫాల్ సమస్య ఎక్కువవుతుంది. దీర్ఘశ్వాస వ్యాయామాలు, మ్యూజిక్ వినడం వంటివి మీ ఒత్తిడిని తగ్గిస్తాయి.





వైద్య పరిస్థితులు.. స్కాల్ప్ ఇన్ఫెక్షన్లు, కీమోథెరపీ వంటి కొన్ని వైద్య పరిస్థితులు జుట్టు రాలడానికి కారణమవుతాయి. ఈ కేసులను నిర్వహించడంలో అంతర్లీన స్థితికి చికిత్స చేయడం, వైద్య సలహా తీసుకోవడం చాలా కీలకం.

హెయిర్‌స్టైలింగ్స్ ఎక్కువగా చేసుకుంటే బట్టతల వచ్చే అవకాశం ఉంది. హాట్ స్టైలింగ్ టూల్స్, కఠినమైన కెమికల్స్ ఎక్కువగా ఉపయోగిస్తే.. వెంట్రుకల కుదుళ్లు దెబ్బతింటాయి, ఇది హెయిర్ ఫాల్‌కు కారణం అవుతుంది.



స్మోకింగ్.. స్మోకింగ్ రక్తప్రసరణ, హెయిర్ ఫోలికల్స్‌పై హానికరమైన ప్రభావాలను కలిగిస్తుంది, హెయిర్ ఫాల్‌కు కారణం అవుతుంది. స్మోకింగ్ మానేస్తే మీ ఆరోగ్యానికి మంచి జరుగుతుంది, బట్టతల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# మగవారు ఫ్యాషన్‌గా...

డ్రెస్సింగ్‌ని బట్టి మనం ఫ్యాషన్‌గా కనిపిస్తుంటాం. కొంతమందికి ఫ్యాషన్‌గా కనిపించాలని ఉంటుంది. కానీ, ఏ టిప్స్ పాటించాలో తెలియదు. అలాంటి వారు కొన్ని టిప్స్ పాటించాలి. వాటి వల్ల చూడ్డానికి ఫ్యాషన్‌గా కనిపించడమే కాదు. కాన్ఫిడెంట్‌గా కూడా ఫీల్ అవుతారు. అందుకోసమే మగవారు ఫాలో అవ్వాల్సిన ఫ్యాషన్ హ్యాక్స్ గురించి తెలుసుకుందాం. అయితే, ఈ మధ్యకాలంలో జీన్స్ లూజ్‌గా వేసుకోవడం ఫ్యాషన్ అయిపోయింది. కానీ, ఇది ఆడవారికి



బావుంటుంది. కానీ, మగవారికి అంతగా సెట్ అవ్వదు. కాబట్టి, మీకు పర్ఫెక్ట్‌గా కుదిరే జీన్స్ వేసుకోండి. దీని వల్ల చూడ్డానికి చక్కగా కనిపిస్తారు. చాలా మంది టీ షర్ట్స్ వేసుకుంటారు. వాటి మీదకి కచ్చితంగా మ్యాచింగ్ జీన్స్‌తో పేర్ చేయాలని గుర్తుపెట్టుకోండి. అప్పుడే ఆ డ్రెస్‌కి పర్ఫెక్ట్ లుక్ వస్తుంది. అంతేకానీ, అప్పర్ వేర్, లోయర్ వేర్ డిఫరెంట్‌గా ఉంటే చూడ్డానికి అస్సలు బాగోదు. ఏదైనా ఫ్యాషన్ వస్తే అంతా దానినే ఫాలో అవుతుంటారు. కానీ, అలా ఎప్పుడు చేయొద్దు. మీరు కూడా కొన్నింటిని ట్రై చేయండి. కొత్తకొత్తవి ట్రై చేయడంలో తప్పు లేదు. అయితే, అవి మనం వేసుకోవడానికి బావుంటాయా లేదా సూట్ అవుతాయా లేదా అని ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. ఎందుకంటే అందరికీ అన్ని సూట్ అవ్వవని గుర్తుంచుకోవాలి.

అదే విధంగా, మనం వెళ్ళే అకేషన్‌ని బట్టి డ్రెస్సింగ్ ఉండాలి. అన్నింటికీ ఒకే డ్రెస్సెస్‌ని వేసుకోవడం చేస్తుంటారు. అలా ఎప్పుడు కూడా వేసుకోవద్దు. గుడికి వెళ్లేటప్పుడు ట్రెడిషనల్, సినిమాకి వెళ్ళినప్పుడు ట్రెండీగా ఇలా అకేషన్‌ని బట్టి మీ డ్రెస్సింగ్ ఉండాలని గుర్తుపెట్టుకోండి.

# నాజుకుగా అవుతారు, సులభం కూడా..!



ప్రస్తుతం ఎంతోమంది ఎదుర్కొంటున్న సమస్య.. అధికబరువు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 2 వందల కోట్ల మంది మధ్య వయస్కులు ఈ సమస్యతో బాధపడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఆధిక బరువు కారణంగా శారీరక సమస్యలే కాదు.. మానసిక సమస్యలూ ఎదురవుతాయి. పెరిగిన బరువు తగ్గడానికి ఏవేవో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. మీరు ఈ కోవకు చెందినవారైతే.. 30-30-30 రూల్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. 30-30-30 రూల్ సులభంగా, ఆచరణాత్మకంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఇది మన లైఫ్‌స్టైల్, ఆహార అలవాట్లలో అర్థవంతమైన మార్పులు చేయడానికి తోడ్పడుతుంది. రోజువారీ కేలరీల తీసుకోవడం, శారీరక శ్రమ, తెలివిగా ఆహారాన్ని తీసుకోవడం వంటి నిర్మాణాత్మక విధానాన్ని 30-30-30 రూల్ ప్రోత్సహిస్తుంది. అసలు 30-30-30 రూల్ అంటే ఏమిటి, ఎలా పాటించాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఈ 30-30-30 రూల్‌లో మొదటి రూల్ క్యాలరీ కంట్రోల్‌పై దృష్టి పెట్టడం. ఈ రూల్ ప్రకారం మీ రోజువారీ క్యాలరీల ఇన్‌టేక్‌ను సుమారు 30% తగ్గించాల్సి ఉంటుంది. ఇది కష్టమేమి కాదు, ఇది రోజూ పాటిస్తే.. అలవాటుగా మారుతుంది. మీరు క్యాలరీ ఇన్‌టేక్ తగ్గించడానికి.. క్యాలరీల అవసరాలను కౌంట్ చేయండి. దీనికోసం దృష్టి పెట్టాలి. ఉదాహరణకు, మీ %ఱజుజు% రోజుకు 2,000 కేలరీలు ఉంటే, మీరు దాదాపు 1,400 కేలరీలు తినాలని టార్గెట్



పెట్టుకోండి. మీ డైట్‌లో సమతుల్య ఆహారం తీసుకోవాలి, పోషకాలు సమృద్ధిగా ఉండాలి. రోజూ సరిపడా నీళ్లు తాగాలి.

30 నిమిషాలు వ్యాయామం చేయండి.. ఈ 30-30-30 రూల్‌లో రెండో రూల్.. 30 నిమిషాల వ్యాయామం. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. బరువు తగ్గడమే కాదు, మీ ఆరోగ్యానికీ మేలు జరుగుతుంది. వ్యాయామం మీ జీవక్రియను మెరుగుపరుస్తుంది, తద్వారా శరీరంలోని కొవ్వును కరిగిస్తుంది. ప్రతి రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలని టార్గెట్ పెట్టుకోండి. వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటి ఎక్స్‌అర్‌సైజ్‌లు చేయవచ్చు. మీరు కావాలనుకుంటే.. మీ వర్క్అవుట్ టైమ్‌ను పెంచుకోవచ్చు. ఏరోబిక్ వ్యాయామాలు.. మీ రొటీన్‌లో చేర్చుకుంటే కొవ్వు త్వరగా కరుగుతుంది. ఈ రోజుల్లో చాలామంది భోజనం చేసేప్పుడు ఫోన్, టీవీ లాంటివి చూస్తూ ఉంటారు. తినే ఆహారంపై ధ్యాస పెట్టరు. మీ భోజనాన్ని ఆస్వాదించడానికి కనీసం 30 నిమిషాలు కేటాయించండి. ప్రతి ముద్దను, బైట్‌ను ఆస్వాదించండి. మైండ్‌ఫుల్‌గా తినడం వల్ల కడుపు త్వరగా నిండిన ఫీలింగ్ వస్తుంది, అతిగా తినడాన్ని నిరోధిస్తుంది. మీ ఆహారాన్ని నెమ్మదిగా నమలండి, దీంతో జీర్ణక్రియపై పనిబారం తగ్గుతుంది, శరీరం పోషకాలను బాగా గ్రహిస్తుంది. మీ ఆహారాన్ని ఎంజాయ్ చేస్తూ, బుద్ధి పూర్వకంగా తింటే.. బరువు తగ్గడమే కాదు, మీ ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. క్రమం తప్పకుండా వ్యాయామం, సమతుల్య ఆహారం, మైండ్‌ఫుల్ ఈటింగ్ దీర్ఘకాలిక వ్యాధుల ముప్పును కూడా తగ్గిస్తాయి.

# మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లే..



నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం. ఇందులో భాగంగానే మానసిక సమస్యలపై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తారు. ముఖ్యంగా పిల్లలు ఈ సమస్యలతో సతమతమవ్వకుండా తల్లిదండ్రులు, టీచర్స్ కీ రోల్ పోషిస్తారు. పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి. అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానసికంగా ఆరోగ్యంగా చేయడానికి ఈ రోజు కీ రోల్ పోషిస్తుంది. మంచి జీవితాన్ని అనుభవించాలంటే మానసిక, శారీరక ఆరోగ్యం చాలా అవసరం. ఈ రోజు లక్ష్యం ఏంటి.. చుట్టు పక్కల ఉన్నవారు వారి ఆలోచనలు బహిరంగంగా పంచుకోవడానికి, సపోర్ట్ ఇవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఒకరికి ఒకరు సపోర్ట్ చేయాలి. పేదరికం, హింసకు గురవ్వడం, శారీరక, మానసిక మార్పుల కారణంగా పిల్లల్లో ముఖ్యంగా 10 నుంచి 19 సంవత్సరాల వయస్సున్న ఆరుగురిలో ఒకరికి మానసిక సమస్యలొస్తాయి. అందుకే టీనేజ్‌లో ఉన్న వారి సమస్యల్ని గుర్తించి వాటిని పరిష్కరించడం వల్ల ఫ్యూచర్ బెటర్‌గా ఉంటుంది.ప్రపంచ వ్యాప్తంగా 10 నుంచి 19 సంవత్సరాల వయస్సున్న ఏడుగురిలో ఒకరు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. అయితే, వీటికి రెగ్యులర్‌గా ట్రీట్‌మెంట్స్ ఉండవు.

టీనేజ్‌లో సమస్యలు.. టీనేజ్‌లో ఉన్నవారికి మానసిక సమస్యలు రావడం సాధారణం. పెద్దవారిలో కంటే యువకుల్లో ఆందోళన సమస్యలు ఎక్కువగా ఉంటాయి. 10 నుంచి 14 సంవత్సరాల వయస్సులో 3.6 శాతం మందికి ఆందోళన, 1.1 శాతం మందికి డిప్రెషన, 15 నుంచి 19 సంవత్సరాల వయస్సున్న వారికి 4. 6 శాతం మందికి ఆందోళన, 2.8 శాతం మందికి డిప్రెషన్ వంటి సమస్యలతో ఉన్నారని చెబుతున్నారు. ఇది వారి చదువుపై ఎఫెక్ట్ పడే ప్రమాదం ఉంది. దీని వల్ల ఒంటరితనం పెరిగి డిప్రెషన్ ఆత్మహత్యలకి కారణమవుతుంది. టీనేజ్‌లోని పిల్లలకి వారి ప్రవర్తనలో మార్పులు సహజం. వారికి అటెన్షన్ డెఫిసిట్, హైపర్ యాక్టివ్ డిజార్డర్, ఏకాగ్రత లేకపోవడం, హైపర్ యాక్టివ్ వంటి సమస్యలతో పాటు సంబంధం లేకుండా ప్రవర్తించొచ్చు. 10 నుంచి 14 సంవత్సరాల వయసు ఉన్నవారికి 3. 1శాతం, 15 నుంచి 19 సంవత్సరాల వయసులో 2.46 శాతం మందికి ప్రవర్తనా సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. ఇవే కాకుండా, అనోరెక్సియా, ఆత్మహత్య ఆలోచనలు వంటి సమస్యలతో పాటు శరీర బరువు పెరగడం వంటి సమస్యలు తగ్గేందుకు ఏం చేయాలో చూద్దాం. పిల్లలు తమ ఫ్యూచర్ లైఫ్ ఎలా ఉండాలనే టెన్షన్‌లో ఉంటారు. ఇలాంటప్పుడు మానసికంగా దృఢంగా ఉండాలి. అదే విధంగా మీరు కావాలనుకుంటే ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోవాలి.

# ఇక సెలవు

కృష్ణా జిల్లా నూజివీడు సమీపంలోని కంకిపాడు గ్రామంలో 1942, జులై 10న జన్మించిన కోట శ్రీనివాసరావు 1978లో 'ప్రాణం ఖరీదు' చిత్రంతో సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టారు. ప్రతిఘటన, అహ నా పెళ్లంట.. చిత్రాలతో మంచి పేరు తెచ్చుకున్న ఆయన అక్కడి నుంచి వెనుదిరిగి చూసుకోలేదు. నాలుగు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న కోట సుమారు 750కి పైగా చిత్రాల్లో నటించారు. భారతీయ జనతా పార్టీలో చేరి 1999లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గాను 2015లో కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారం అందించింది. కొంతకాలంగా వయోభారంతో బాధపడుతోన్న ఆయన సినిమాలకు పూర్తిగా దూరమై ఇంటికే పరిమితమయ్యారు.
తెలుగు సినీ ఇండస్ట్రీలో విలక్షణ నటుడిగా ప్రసిద్ధిగాంచిన కోట శ్రీనివాసరావు ఆదివారం తెల్లవారుజామున కన్నుమూశారు. జులై 10న పుట్టినరోజు జరుపుకున్న ఆయన మూడు రోజులకే ఈ లోకాన్ని విడిచి వెళ్లడం అందరినీ కలిచివేస్తోంది. 83 ఏళ్ల కోట శ్రీనివాసరావు కొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతూ ఇంటికే పరిమితమయ్యారు. కోట మరణం పట్ల తెలుగు సినీ, రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన్ని కడసారి చూసేందుకు తరలివచ్చి కోట పార్థివ దేహానికి నివాళు లర్పిస్తున్నారు.మరోవైపు చాలా మంది సెలబ్రెటీలు సోషల్ మీడియాలో కోట శ్రీనివాసరావుకి నివాళు లు అర్పిస్తున్నారు. జూ.ఎన్టీఆర్, మహేష్ బాబు, కళ్యాణ్ రామ్.. కోట నటనని గుర్తు చేసుకుంటూ ఎమోషనల్‌గా ట్వీట్ చేశారు.నాటకాల నుంచి సినిమాల్లోకి వచ్చిన కోట శ్రీనివాసరావు 'ప్రతిఘటన'తో తిరుగులేని నటుడిగా మారారు. ఇక డి.రామానాయుడు నిర్మాతగా సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జంధ్యాల డైరెక్షన్లో వచ్చిన 'అహ నా పెళ్లంట' చిత్రం ఆయన్ని స్టార్ నటుడిని చేసేసింది. అందులో పరమ పిసినారి లక్ష్మీపతి పాత్రలో ఆయన్ని చూస్తే ఎవరికైనా యావగింపు రావడం ఖాయం. మాసిపోయిన చిన్న పంచె, బనియన్ మీదనే సినిమా మొత్తం కనిపిస్తారాయన. అలాగే పగిలిపోయిన కళ్లద్దాలు పెట్టుకుని, జుట్టు లేకుండా చిన్న తలకట్టుతో క్రాఫ్ చేయించుకుని వెరైటీగా ఉంటుంది ఆయన గెటప్. ఈ క్యారెక్టర్‌ని ముందుగా రావు గోపాలరావుతో చేయించాలని రామానాయుడు అనుకోగా.. కొత్త నటుడైతే బాగుంటుందని జంధ్యాల పట్టుబట్టి మరీ కోట శ్రీనివాసరావును తీసుకున్నారట. ఈ మూవీ తర్వాత కోట శ్రీనివాసరావు ఇక వెనుదిరిగి చూసుకోలేదు. విలన్, కమెడియన్, సెంటిమెంట్ ఇలా సినీ ఇండస్ట్రీలో ఆయన వేయని పాత్ర లేదంటే అతిశయోక్తి కాదేమో.



## కోట శ్రీనివాసరావు కాలధర్మం..



ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల ప్రధాని నరేంద్రమోదీ సంతాపం తెలిపారు. ఆయన మరణం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. "కోట శ్రీనివాసరావు గారి మరణం బాధాకరం. సినిమా పట్ల ఆయనకు ఉన్న ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞతో ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోతారు. తన అద్భుతమైన ప్రదర్శనలతో కొన్ని తరాల ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సామాజిక సేవలో ముందు ఉండటమే కాకుండా పేదల అభ్యున్నతి కోసం కృషి చేశారు. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఓం శాంతి" అని ప్రధాని మోదీ పోస్ట్ పెట్టారు.

## ఇద్దరం ఒకే సినిమాతో ఎంట్రీ ఇచ్చాం..



లెజెండరీ నటుడు కోట శ్రీనివాసరావు మరణంపై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. "ప్రాణం ఖరీదు" చిత్రం ద్వారా కోటతో కలిసి సినిమా రంగంలోకి ప్రవేశించానని గుర్తుచేసుకున్నారు. కామెడీ, విలన్, సపోర్టింగ్ క్యారెక్టర్ అనే తేడా లేకుండా ఆయన చేసిన ప్రతి పాత్ర తనదైన శైలిలో ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయిందన్నారు. ఇటీవల కుటుంబంలో జరిగిన వ్యక్తిగత విషాదం ఆయనను తీవ్రంగా ప్రభావితం చేసిందని పేర్కొన్నారు. "కోట గారి లాంటి గొప్ప నటుడి మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు" అంటూ, కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు మరణంతో తెలుగు సినీ పరిశ్రమ విషాదంలో కూరుకుపోయింది. కొన్ని వందల సినిమాల్లో నటించి ఎన్నో విభిన్న పాత్రలు పోషించిన ఆయన ఇక లేరని తెలిసి సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి చెందుతున్నారు. కోట లాంటి మహా నటుడు సినీ ఇండస్ట్రీలో మరొకరు లేరని.. ఆయన లాంటివారు మళ్లీ రారని కొనియాడుతు న్నారు. ఆయన మరణవార్త తెలియగానే సినీ, రాజకీయ ప్రముఖులు తమ ప్రగాఢ సంతాపా న్ని తెలియజేస్తున్నారు. హీరో చిరంజీవి కూడా కోట మరణంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. ఆయనతో తనకున్న బంధాన్ని తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.

## ఏ పాత్రలోనైనా ఒదిగిపోయారు

కోట శ్రీనివాసరావు మరణం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఆయనకు నివాళులర్పిస్తూ ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. 'తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణమైన నటనకు చిరునామాగా నిలిచిన శ్రీ కోట శ్రీనివాసరావు గారు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. తెలుగు తెరపై ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్నమైన పాత్రలు పోషించారు. తెలుగు భాష... యాసలపై ఆయనకు మంచి పట్టు ఉంది. పిసినారిగా, క్రూరమైన విలన్‌గా, మధ్య తరగతి తండ్రిగా, అల్లరి తాతయ్యగా... ఏ పాత్రలోనైనా ఒదిగిపోయారు. 1999-2004 మధ్య శాసన సభ్యుడిగా సేవలందించారు.



కోట శ్రీనివాసరావు గారితో మా కుటుంబానికి మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయి. అన్నయ్య చిరంజీవి గారు నటించిన ప్రాణం ఖరీదుతోనే కోట గారు చిత్రసీమకు పరిచయం అయ్యారు. నా మొదటి చిత్రం అక్కడ అమ్మాయి ఇక్క అబ్బాయిలో ఆయన ముఖ్యమైన పాత్రలో ప్రేక్షకులను అలరించారు. ఆ తరువాత గోకులంలో సీత, గుడుంబా శంకర్, అత్తారింటికి దారేది, గబ్బర్ సింగ్ తదితర చిత్రాల్లో కలిసి నటించాము. కోట శ్రీనివాసరావు గారు డైలాగ్ చెప్పే విధానం, హావభావాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి. కోట శ్రీనివాసరావు గారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను' అని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు పవన్ కళ్యాణ్.

## ఆయన సినిమాలు చూస్తూ నేర్చుకున్నాం

కోట శ్రీనివాసరావు గారి మరణవార్త విని చాలా బాధపడ్డా. ఆయన మృతి వ్యక్తిగతంగా మాకు తీరని లోటు. ఎందుకంటే ఆయన సినిమాలు చూస్తూ ఎన్నో నేర్చుకున్నాం. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. కోట గారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నా." అంటూ మహేష్ బాబు పోస్ట్ పెట్టారు.



## ఆ పేరే చాలు..

కోట శ్రీనివాసరావు గారు ఆ పేరే చాలు.. ఎనలేని నటనా చాతుర్యం గుర్తుకు వస్తుంది. ప్రతి పాత్రకి తనదైన శైలిలో ప్రాణం పోసిన మహానటుడు ఆయన. నా సినీ ప్రయాణంలో ఆయనతో నటించిన, పంచుకున్న క్షణాలు ఎప్పటికీ చిరస్మరణీయం. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకి, ఆత్మీయులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అంటూ ఎన్టీఆర్ పోస్ట్ పెట్టారు.



## మహానటుడ్ని కోల్పోయాం

"తెలుగు సినీ రంగం ఒక మహానటుడిని కోల్పోయింది.. కోట శ్రీనివాస రావు గారు చూపిన నటన, ఆయన చేసిన విభిన్నమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాను." అంటూ కళ్యాణ్ రామ్ ట్వీట్ చేశారు.




## విభిన్న పాత్రలను నటుడు

కోట శ్రీనివాసరావు మృతికి మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన విభిన్న పాత్రలను పోషించిన విలక్షణ వెండితెర నటుడు అని తెలిపారు. ప్రేక్షక హృదయాల్లో తన స్థానాన్ని పదిలపరుచుకున్నారని చెప్పారు. కోట మరణంతో సినీరంగం ఒక గొప్ప నటుడుని కోల్పోయి ందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



## సినీ రంగానికి తీరని లోటు

కోట శ్రీనివాసరావు మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన విలక్షణ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని తెలిపారు. ఆయన మృతి సినీ రంగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## ఒక గొప్ప నటుడ్ని కోల్పోయాం


ఇక కోట శ్రీనివాసరావుకి చాలా ఆత్మీయుడైన బ్రహ్మానందం ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. కోట పార్థివదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు.



సినీ పరిశ్రమ ఒక గొప్ప నటుడ్ని కోల్పోయిందని.. ఇది ఎప్పటికీ తీరని లోటు.. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నా అంటూ బ్రహ్మానందం చెప్పారు. కెరీర్‌లో అహ నా పెళ్లంట, గణేష్, గాయం, ఆ నలుగురు, ప్రతిఘటన సహా పలు చిత్రాల్లో కోట నటన ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అంటూ ట్వీట్ చేశారు. 'ఈ ప్రపంచంలో నటన ఉన్నంతకాలం కోట శ్రీనివాసరావు బ్రతికే ఉంటారని బ్రహ్మానందం అన్నారు. కోట భౌతిక కాయానికి నివాళులర్పించిన ఆయన భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కోట శ్రీనివాసరావు ఇక లేరన్న విషయాన్ని తాను నమ్మకలేకపోతున్నానన్నారు. ఏ విషయాన్నైనా నిర్మోహమాటంగా మాట్లాడే వ్యక్తిని కోల్పోవడం దేశానికి, సినీ ఇండస్ట్రీకి తీరని లోటని అన్నారు.

## రెండ్రోజుల క్రితమే ఫోన్ చేశా..

ఇంటికొస్తానని చెప్పా.. ఈలోపే వెళ్లిపోయాడు కోట శ్రీనివాసరావు మరణంపై నటుడు బాబూ మోహన్ భావోద్వేగానికి గురయ్యారు. "కోట శ్రీనివాసరావు నాకు సొంత అన్న కంటే ఎక్కువ. ఇద్దరం షూటింగులకు కలిసి వెళ్లి, పక్కపక్క గదుల్లో ఉండే వాళ్లం. ఆయన నా కోసం అన్నం కలిపి తినిపించిన రోజులున్నాయి. రెండు రోజులు క్రితమే ఫోన్ చేశాను. ఇంటికి వస్తా అన్నాను. కానీ నా కోటన్న చెప్పకుండా వెళ్లిపోయాడు" అంటూ భావోద్వేగానికి గురయ్యారు బాబూమోహన్. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. 'ఒకే తల్లికి పుట్టకపోయినా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండేవాళ్లం. ఈరోజు మా కోటన్న నాకు చెప్పకుండానే వెళ్లిపోయాడు' అంటూ భావోద్వేగానికి గురయ్యారు సీనియర్ కమెడియన్ బాబూమోహన్ . కోట శ్రీనివాసరావు భౌతిక కాయానికి నివాళులర్పించిన బాబూ మోహన్.. నిర్జీవంగా ఉన్న కోటని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. తన అన్న ఇకలేడంటూ బోరున విలపించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కోటతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కన్నీరుమున్నీరయ్యారు.



ఇద్దరం కలిసి సినిమాల్లోనే కాదు బయట కూడా ఎంతో సరదాగా ఉండేవాళ్లం. రెండ్రోజుల క్రితమే ఫోన్ చేసి మాట్లాడా. నేనొచ్చేసరికి నా కోటన్న వెళ్లిపోయాడు. ఇంటికి ఎప్పుడు వెళ్లినా ఎంతో ఆప్యాయంగా పలకరించేవాడు. ఆయనకు రక్తం పంచుకొని పుట్టిన అన్నదమ్ములున్నా నన్ను సొంత తమ్ముడిలా భావించేవాడు. ఏ ఊరికి షూటింగ్‌కి వెళ్లినా పక్క పక్క గదుల్లోనే ఉండేవాళ్లం. షూటింగ్ ఉన్నప్పుడు భోజనం సమయంలో నాకు అన్నం కలిపి తినిపించేవాడు. సినీ ఇండస్ట్రీలో కోటన్న నాకెంతో అండగా నిలబడ్డాడు. ఒండ్రోజుల క్రితం ఫోన్ చేసి మాట్లాడుకున్నాం. ఇంటికొస్తా అని చెప్పాను. ఈలోగా నాకు చెప్పకుండానే పైలోకాలకు వెళ్లిపోయాడని తెలిసి తట్టుకోలేకపోయా. అలాంటి మంచి మనిషి, గొప్ప నటుడు మళ్లీ దొరకడు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు బాబూమోహన్.

## మరణం బాధాకరం



ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మరణం బాధాకరమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. కోట భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. "ఆయన విలక్షణ నటుడు, మానవతావాది. వందలాది సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారు. శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజలకు సేవ చేశారు. కుమారుడి అకాల మరణంతో కోట బాగా కుంగిపోయారు. మంచి సంస్కారం కలిగిన నటుడిని కోల్పోయాం. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా" అని వెంకయ్యనాయుడు తెలిపారు.

## మీ పాత్రలు బతికే ఉంటాయి



"సినీ రంగంలో ఉన్న అతి కొద్దమంది గొప్ప నటుల్లో కోట శ్రీనివాసరావు ఒకరనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయన నటనతో నా సినిమాలు 'శివ', 'గాయం', 'మనీ', 'సర్కార్', 'రక్త చరిత్ర' మరింత ప్రభావవంతంగా వచ్చాయి. అది వెలకట్టలేనిది. కోట శ్రీనివాసరావు గారు మీరు ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయి ఉండవచ్చు. కానీ, మీ పాత్రలు బతికే ఉంటాయి" – దర్శకుడు రాంగోపాల్‌వర్మ

## "కోటగారి నటన మన తరం నేర్చుకోవాల్సింది"



విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల సినీ ప్రముఖులు తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తనికెళ్ల భరణి మాట్లాడుతూ "కోటగారు మిత్రుడే కాదు, నటనలో నా గురువు" అన్నారు. బ్రహ్మానందం మాట్లాడుతూ, "కోటగారి నటన మన తరం అంతా నేర్చుకోవాల్సింది" అని అన్నారు. ఇంకా అనేకమంది నటులు కోట శ్రీనివాసరావు పార్థివదేహానికి నివాళులు అర్పించి ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కోట శ్రీనివాసరావుతో వ్యక్తిగతంగా ఎంతో అనుబంధం కలిగి ఎన్నో సినిమాల్లో కలిసి నటించిన తనికెళ్ల భరణి ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కోట శ్రీనివాసరావు మృతితో సినీ పరిశ్రమ కూలిపోయిందన్నారు. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో పుట్టి నటుడిగా కోట్లాది మంది ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించించు కోవడం సామాన్య విషయం కాదన్నారు. సినిమాల్లోకి రాక ముందునుంచే కోట శ్రీనివాసరావుతో తనకు అనుబంధం ఉందని.. ఇద్దరం కలిసి ఎన్నో నాటకాల్లో కలిసి నటించామన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని.. ఆయన మృతిని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## తిరిగి చూసుకునే అవసరం లేకుండా పోయింది



కోట శ్రీనివాసరావుతో నాకు ఎంతో అనుబంధం ఉంది. ఆయనొక ఎక్స్‌క్లూజివ్ నటుడు. ఎవరినీ అనుకరించేవాడు కాదు. వ్యంగ్యంగా చేయడంలో ఆయనకు తిరుగులేదు. బ్యాంక్ ఉద్యోగం చేస్తూ నాటకాల్లో నటించేటప్పుడు కోట నన్ను ఓ సలహా అడిగారు. త్వరలోనే బ్యాంక్ మేనేజర్‌ని అవుతాను. ఈ టైమ్‌లో సినిమాల్లోకి రావాలా?.. వద్దా... అని సందిగ్ధంలో ఉన్నాను ఏదైనా సలహా ఇవ్వండి అని నన్ను అడిగారు. నేను ఇచ్చిన సలహా నచ్చే ఆయన సినిమాల్లోకి వచ్చారు. నాటకాల్లో నటించే టైమ్‌లో కోట శ్రీనివాసరావు గురించి క్రాంతి కుమార్ గారికి చెబితే ఆయన 'ప్రాణం ఖరీదు' సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. 'ప్రతిఘటన' సినిమా తర్వాత ఆయన ఇక తిరిగి చూసుకునే అవసరం లేకుండా పోయింది. మా జయభేరి సంస్థలోనూ చాలా సినిమాల్లో నటించారు. కొన్ని పాత్రలు ఆయన కోసమే పుట్టాయేమో అనిపిస్తుంది' అన్నారు మురళీమోహన్.

## ముక్కుసూటి మనిషి... అందరికీ నచ్చడు




కోట శ్రీనివాసరావుపై నటుడు ప్రకాష్‌రాజ్ ఎమోషన ల్‌గా స్పందించారు. కోట గారు ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి. ఎవరిని మెప్పించాలన్న ఆలోచన ఎప్పుడూ ఉండేది కాదు. అందుకే అందరికీ నచ్చేవారు కాదు. కానీ ఆయన మాటల్లోనూ, మనసులోనూ నిజాయితీ ఉండేది. తెలుగు నటులకు అవకాశాలు తగ్గుతున్నాయనే బాధ ఆయనలో ఎప్పుడూ ఉండేది," అని అన్నారు. ఆయన సహజ నటన, నిజాయితీ, జీవితంలో ఎదుర్కొన్న బాధను బయటకు చూపించని తీరు నిజంగా గొప్పది' అంటూ కొనియాడారు ప్రకాష్‌రాజ్. కోట శ్రీనివాసరావు లాంటి గొప్పనటులు అరుదుగా పుడతారని అన్నారు నటుడు ప్రకాష్‌రాజ్ . తాను సినీ ఇండస్ట్రీకి రాకముందు నుంచి ఆయన సినిమాలు చూసేవాడినని తెలిపారు. తెలుగు జాతి గర్వించదగ్గ నటుడైన కోట శ్రీనివాసరావు మరణం సినీ ఇండస్ట్రీకి తీరని లోటని అన్నారు. కోట శ్రీనివాసరావు మరణం వ్యక్తిగతంగా తనకు ఎంతో వేదన కలిగించిందన్నారు. ఆదివారం కోట శ్రీనివాసరావు పార్థివ దేహానికి నివాళులర్పించిన ప్రకాష్‌రాజ్.. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కోటతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

## చాలా బాధగా ఉంది




కోట శ్రీనివాస రావు గారు మరణించారని ఇప్పుడే తెలిసింది. మా సంస్థలో ఆయన ఎన్నో గొప్ప చిత్రాల్లో నటించారు. ఆయన లేరన్న విషయం తెలిసి చాలా బాధేసింది. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా అని వీడియో షేర్ చేశారు **దిల్ రాజు.**

## "ఒక దిగ్గజ నటుడు..



కోట శ్రీనివాసరావు గారి మరణ వార్త నన్నెంతో కలచివేసింది. నటనలో నిష్ణాతుడు, పోషించిన ప్రతి పాత్రకు ప్రాణం పోసిన లెజెండ్. ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. ఓం శాంతి" – **రాజమౌళి**

## నేర్చుకుంటూ పెరిగాను



కోట శ్రీనివాస రావును చూస్తూ, ఆరాధిస్తూ.. ఆయన్నుంచి నేర్చుకుంటూ పెరిగాను. ఆయ న నా కుటుం బంలో వ్యక్తిలా ఒటి వారు. ఆయనతో కలిసి పని చేసిన క్షణాలు.. నాకు తీపి జ్ఞాపకాలు. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా" – సినీనటుడు రవితేజ

## కడుపులు చెక్కలయ్యేలా నవ్వించి..



విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు గారి మరణం తెలుగు ఇండస్ట్రీకి మాత్రమే కాదు ఇండియన్ సినిమాకు తీరని లోటు. ఆయన నటన అద్భుతం. స్క్రీన్ మీద కొన్నిసార్లు భయపెట్టి.. చివరికి ఇలా మనకు బాధ మిగిల్చి వెళ్లిపోయా రాయన. అలాంటి నటుడు మళ్లీ తెలుగు ఇండస్ట్రీకి దొరకరు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నా" – **సాయి దుర్గా తేజ్**

## హృదయం ముక్కలైంది



"ఒక దిగ్గజ నటుడు.. మంచి మనసు ఉన్న వ్యక్తి.. పద్మశ్రీ కోట శ్రీనివాస రావు గారు తెలుగు సినిమాపై చెరగని ముద్ర వేశారు. నాకెంతో ఇష్టమైన నటుల్లో ఆయన ఒకరు. ఆయన మరణ వార్త విని నా హృదయం ముక్కలైంది" – **మంచు మనోజ్**

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,